PRAJASAKTI Regd.No. 15795/68
ప్రజాశక్తి
ప్రతి అక్షరం ప్రజల పక్షం
సిటీ
Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu
సంపుటి : 43 సంచిక : 62 | విజయవాడ, సోమవారం 2 అక్టోబర్ 2023 | 24 + 8 పేజీలు వెల : 5.50
Vol No | Vijayawada, Monday 2 October 2023 | Rs

కరెంటే లేదు.. డిజిటల్ బోధనట!
- యుపిలో 14 వేలకు పైగా స్కూళ్లకు విద్యుత్ లేదు


లోపలి పేజీలో..



పత్రికా రచనలో విలువలు - గాంధీజీ మార్గం
- నేడు గాంధీ జయంతి

4

వేతనాల్లోనూ వివక్షే ...!
కులమూ, మతమూ కూడా ప్రాతిపదికే
అల్పాదాయ పనుల్లో మహిళలకు ఇంకా తక్కువ





న్యూఢిల్లీ : వివక్షను అంతం చేయడంపై ప్రభుత్వాలు చెబుతున్న మాటలకు వాస్తవ పరిస్థితికి పొంతన ఉండటం లేదు. సమాన పనికి సమాన వేతనమన్న సూత్రం అనేక చోట్ల అపహాస్యానికి గురవుతోంది. వేతనాల్లో లింగ వివక్షతో పాటు సామాజిక వివక్ష యథేచ్ఛగా కొనసాగుతోంది. ఒకే పనిచేసే ఉన్నత కులస్తులకు, అదే పని చేసే దళిత కులాలకు మధ్య వేతనాల్లో వ్యత్యాసం ఉంటుండగా, అక్కడ కూడా పురుషుల కన్నా స్త్రీలకు తక్కువ వేతనం లభిస్తోంది. తక్కువ ఆదాయం వచ్చే పనుల్లో ఈ వివక్ష చాలా ఎక్కువగా ఉంటోంది. అజీమ్ ప్రేమ్ జీ విశ్వవిద్యాలయంలోని సెంటర్ ఫర్ సస్టైనబుల్ ఎంప్లాయ్‌మెంట్ విభాగం దేశ వ్యాప్తంగా నిర్వహించిన సర్వేలో ఈ విషయం నిర్ధారణైంది. కులం ఆధారంగా, మతం ఆధారంగా ఈ వివక్ష కొనసాగుతుంది. అధిక జీతాలు పొందే ఉద్యోగాల్లో తప్ప మిగిలిన అన్ని రకాల ఉద్యోగ, ఉపాధి పనుల్లోనూ మహిళలకు పురుషుల కన్నా తక్కువ వేతనాలు అందుతున్నాయి. బాగా చదువుకుని ఉన్నతస్థాయి ఉద్యోగాలకు వెళ్లే మహిళలకు వేతనాల గురించి సంబంధిత యాజమాన్యాలతో బేరమాడే శక్తి ఎక్కువగా ఉందని, అందువల్లే ఉన్నతస్థాయిలో వివక్ష కనిపించడం లేదని ప్రేమ్‌జీ యూనివర్శిటీ చేసిన అధ్యయనాన్ని విశ్లేషించిన జిందాల్ గ్లోబల్ యూనివర్శిటీలోని సెంటర్ ఫర్ న్యూ ఎకనమిక్స్ స్టడీస్‌లోని ఇన్‌ఫో స్పియర్ టీమ్ పేర్కొంది. ప్రేమ్‌జీ విశ్వవిద్యాలయం అధ్యయన నివేదిక, జిందాల్ గ్లోబల్ యూనివర్శిటీ విశ్లేషణలు 'సామాజిక గుర్తింపు భారతదేశంలో ఇంకా కీలక పాత్ర పోషిస్తోంది. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించడంలోనే కాదు. వేతనాల్లోనూ దీని ప్రభావం కనిపిస్తోంది. కొన్ని రకాల పనుల్లో కొన్ని సామాజిక వర్గాలే కనిపిస్తున్నాయి. ఆ పనుల్లో కూడా స్త్రీ, పురుష వివక్ష కనిపిస్తోంది.' అని పేర్కొన్నాయి. స్వయం ఉపాధి రంగంలో అవే పనులు చేసే పురుషుల కన్నా స్త్రీలకు 40 శాతం తక్కువ సంపాదన ఉందని ఈ సర్వేలో తేలింది. క్యాజువల్ వేజ్ ఉద్యోగాల్లో 64 శాతం, సాధారణ వేతన పనుల్లో 76శాతం ఈ వ్యత్యాసం కనిపిస్తోందని ఈ సర్వేలో తేలింది. అంటే రోజువారి వేతనాల ప్రాతిపదిక పొందే ఉపాధి పనుల్లో వివక్ష అధికంగా ఉంది. ప్రతి కులంలోనూ పురుషుల కన్నా మహిళలకు తక్కువ వేతనం లభిస్తోంది.

సాధారణ వేతనాల్లో ఇలా...

రెగ్యులర్ వేజ్ (సాధారణ వేతనాల) విభాగంలో ఎస్‌సి, ఎస్‌టిలకు నెలకు 13,735 రూపాయలు వేతనం లభిస్తుండగా, ఇతరులకు 18,005 రూపాయలు వేతనం లభిస్తోంది. ఈ విభాగంలో హిందువులకు 17,197 రూపాయలు నెలకు సగటున లభిస్తుండగా, ముస్లింలకు 13,550 రూపాయలు మాత్రమే లభిస్తున్నాయి. మొత్తంమీద పురుషులకు 17,910 రూపాయలు సగటు వేతనం లభిస్తుండగా, స్త్రీలకు 13,666 రూపాయలు దక్కుతున్నాయి.

స్వయం ఉపాధి రంగంలో ...

సొంతంగా ఏదోఒక పనిచేసుకుని పొట్టపోసుకునే వారి సంపాదనలోనూ అంతరాలు ఉన్నాయి. ఒకే రకమైన పనిచేస్తున్నా ఎస్‌సి, ఎస్‌టిలకు 8,271 రూపాయలు నెలకు లభిస్తుండగా, ఇతరులు 11,539 రూపాయలు సంపాదిస్తున్నారు. హిందువులకు సగటున 10,663 రూపాయలు లబిస్తుండగా, ముస్లింలకు 10,395 రూపాయలు మాత్రమే

మిగతా 2లో

వాణిజ్య గ్యాస్ సిలిండర్‌పై రూ.200 వడ్డింపు

న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా 19 కేజీల వాణిజ్య గ్యాస్ సిలిండర్‌పై కేంద్రం రూ200 భారం మోపింది. ఈ పెంపుదల తకణమే అమలులోకి వస్తుందని ప్రకటించింది. తాజా పెంపుతో కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధర గుంటూరులో రూ.1916.50కు, కృష్ణా జిల్లాలో 1888.50కు, విశాఖలో 1789కి, పశ్చిమ గోదావరిలో రూ.1912కు పెరిగింది. దేశవ్యాప్తంగా చూస్తే... ఢిల్లీలో కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధర రూ.1,731కు, చెన్నైలో రూ.1,898కు చేరింది. కోల్‌కతాలో రూ.1839.50గా ఉండగా, ముంబయిలో రూ.1684కు చేరింది. ధరల పెంపుతో కాఫీ, టీలు, టిఫిన్లు, భోజనాలు, ఇతర తినుబండారాల ధరలు పెంచక తప్పని పరిస్థితి ఏర్పడుతోందని హోటళ్ల నిర్వాహకులు, తినుబండారాల తయారీదారులు చెబుతున్నారు. ఇప్పటికే ధరల పెంపుతో ఇబ్బంది పడుతున్న సామాన్యులపై ఈ భారం మరింత ప్రభావం చూపనుంది.

స్వేచ్ఛాయుత ఎన్నికలే ప్రజాస్వామ్యానికి రక్ష
- మాజీ ఎన్నికల కమిషనర్ వివిఎస్ సంపత్

2



ఎన్‌టిఆర్ జిల్లా విస్తృతస్థాయి సమావేశంలో మాట్లాడుతున్న వి శ్రీనివాసరావు

నేటి నుండి ప్రజారక్షణ భేరి
- నవంబర్ 7న విజయవాడలో భారీ సభ
- మరో చారిత్రాత్మక ఉద్యమానికి సిద్ధం కావాలి
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మోడీ ఫాసిస్టు పాలనకు వ్యతిరేకంగా ప్రజాస్వామ్య హక్కులు, ప్రజా రక్షణకు మరో చారిత్రాత్మక పోరాటం నిర్వహించాల్సిన సమయం వచ్చిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు అన్నారు. గతంలో ఎమర్జెన్సీకాలంలో నాయకులను జైళ్లలో పెట్టినప్పుడు, 1984లో ఎన్‌టిఆర్‌ను అప్రజాస్వామికంగా పదవీచ్యుతుడిని చేసినప్పుడు... ఇలా అనేక సందర్భాల్లో చారిత్రాత్మక ఉద్యమాలు ఆవిర్భవించాయని గుర్తుచేశారు. ఆదివారం విజయవాడలోని ఎంబి విజ్ఞానకేంద్రంలో సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వి శ్రీనివాసరావు మాట్లాడారు. ప్రజాసామ్య హక్కులను, ప్రజా ఉద్యమాలను రక్షించుకునేందుకు నవంబరు 7వ తేదీన ప్రజా రక్షణ భేరి ద్వారా సిపిఎం సన్నద్ధమైందన్నారు. అక్టోబర్ 2 గాంధీ జయంతితో ప్రారంభమై నవంబర్ 7 సోవియట్ విప్లవ దినోత్సవం వరకు ఇది సాగుతుందన్నారు.

నిఘా నీడలో దేశం

దేశంలో, రాష్ట్రంలో ప్రజాస్వామ్య హక్కులు హరించివేయబడుతున్నాయని, ప్రజా ఉద్యమాలు, ప్రజా సంఘాలపై దాడులు, నిర్బంధాలు పెరిగిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇందుకు పాలకులు నిఘా వ్యవస్థలను సైతం వినియోగించుకుంటున్నారని అన్నారు. హిట్లర్ కూడా తన నిఘా వ్యవస్థ ద్వారా మారణహోమం సృష్టించాడని గుర్తుచేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థే ప్రమాదంలో పడిందన్నారు. రాష్ట్రాల హక్కులపై కేంద్రం దాడి చేస్తోందన్నారు. దీనికి ఢిల్లీలోని ఆప్ ప్రభుత్వంపై కేంద్రం పెత్తనమే నిదర్శనమన్నారు. ప్రాంతీయ పార్టీలను విచ్ఛిన్నం చేయడం, ఇడి, సిబిఐ, ఐటి దాడుల ద్వారా విపక్ష నేతలను భయపెట్టడం ద్వారా ఆయా రాష్ట్రాల్లో విస్తరణకు బిజెపి ప్రయత్నిస్తోందన్నారు. పదేళ్ల క్రితం పార్లమెంట్‌కు వచ్చిన మహిళా బిల్లును సమర్థించని బిజెపి, ఇప్పుడు దానిని ఆమోదించి తన గొప్పగా చెప్పుకుని లబ్ధిపొందాలని చూస్తోందన్నారు. ఈ చట్టం ఎప్పటినుంచి అమలులోకి వస్తుందో చెప్పలేని పరిస్థితి నెలకొందన్నారు. యువతరంలో ఉన్మాదాన్ని రెచ్చగొట్టడం ద్వారా ప్రజల ఆలోచనను మూఢనమ్మకాల వైపు మళ్లిస్తోందన్నారు. మూఢనమ్మకాలను సాంకేతిక విజ్ఞానంతో మిళితం చేస్తోందన్నారు. మణిపూర్ ఘటనలు, రెజ్లర్ల ఆందోళనలపై నోరు మెదపని ప్రధాని మోడీ సనాతన ధర్మంపై ఉదయ నిధి స్టాలిన్ చేసిన వ్యాఖ్యలపై మాత్రం ఆగమేఘాల మీదు విరుచుకుపడ్డారని అన్నారు. వివక్ష, అణచివేతకు ప్రతిరూపమే సనాతన ధర్మమన్నారు. కానీ బిజెపి సనాతన ధర్మం పేరుతో వచ్చే ఎన్నికల్లో లబ్ధిపొందేందుకు మతాల మధ్య చిచ్చు రేపుతోందని విమర్శించారు. ప్రజాస్వామిక చట్టాలను ఉల్లంఘిస్తోందన్నారు. 'ఇండియా' ఐక్య వేదికను చూసి బెంబేలెత్తుతున్న బిజెపి చివరకు

మిగతా 2లో

జనసేన-టిడిపి కలిసి పనిచేస్తాయి
- బిజెపితో వెళ్లి రిస్క్ తీసుకోలేను
- వారాహి విజయయాత్రలో పవన్‌కల్యాణ్



ప్రజాశక్తి- మోపిదేవి (కృష్ణా జిల్లా)

రాష్ట్ర ప్రయోజనాల కోసం జనసేన-టిడిపి కలిసి పని చేస్తాయని, మార్పు కావాలని కోరుకుంటే వైసిపిని తరిమి కొట్టడమే మన కర్తవ్యం కావాలని జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. బిజెపితో వెళ్తే ఎన్ని సీట్లు వస్తాయో తెలియదని, 2024 ఎన్నికల్లో రిస్క్ తీసుకోలేనని, అందుకే టిడిపితో కలిసి వెళ్తున్నానని వివరించారు. నాలుగో విడత వారాహి విజయయాత్రలో భాగంగా ఆదివారం సాయంత్రం కృష్ణా జిల్లా అవనిగడ్డ డిగ్రీ కాలేజీ గ్రౌండ్‌లో ప్రజలనుద్దేశించి ఆయన ప్రసంగించారు. సిపిఎస్ రద్దు చేస్తానని ఉద్యోగులను, మద్యపాన నిషేధం అమలు చేస్తానని మహిళలను, మెగా డిఎస్‌సి ప్రకటిస్తానని ఉపాధ్యాయ అభ్యర్థులను, ప్రతి ఏటా జాబ్ కేలండర్ విడుదల చేస్తానని నిరుద్యోగ యువతను జగన్ మోసగించారని విమర్శించారు. ముఖ్యమంత్రి అవకాశం వస్తే తప్పకుండా స్వీకరిస్తానని, సమర్థవంతంగా సుపరిపాలన అందిస్తానని అన్నారు. జగన్ పదేపదే మాట్లాడే 'వై నాట్ 175 కాదు... ఈసారి వచ్చేది 15 స్థానాలు మాత్రమే. చూసుకోండి' అని పేర్కొన్నారు. జగన్ తన మంత్రివర్గాన్నంతా ఒకే సామాజిక తరగతితో నింపేయడం, కాపు సామాజిక నాయకులతో నన్ను తిట్టించడం, నా సినిమాలను ఆపేయడం వల్ల నాకు ఏమీ నష్టం లేదన్నారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థను సర్వనాశనం చేసిన జగన్... 3.88 లక్షల విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల నుంచి డ్రాప్ అవుట్ అయ్యేలా చేశారని విమర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా గ్రాస్ ఎన్రోల్మెంట్ రేషియో సర్వే చేపట్టి తద్వారా వచ్చిన గణాంకాలను తాను చెబుతున్నానని తెలిపారు. ప్రభుత్వానికి దమ్ముంటే దానిపై శ్వేతపత్రం విడుదల చేయాలని కోరారు. చుట్టూ కృష్ణా నది పాయల మధ్య విస్తరించిన దివిసీమ ప్రాంతంలో 87 ఫ్లోరైడ్ బాధిత గ్రామాలున్నాయని, దాదాపు 4.50 లక్షల నివాసాలకు తాగునీటి కొళాయి కనెక్షన్ లేదని జలజీవన్ మిషన్ లెక్కలు చెబుతున్నాయని తెలిపారు.

మాల్దీవులు అధ్యక్షుడిగా ముయిజ్జు



మాలే : మాల్దీవులు అధ్యక్షుడిగా ప్రతిపక్ష కూటమి అభ్యర్థి మహ్మద్ ముయిజ్జు ఎన్నిక య్యారు. ప్రస్తుత అధ్యక్షులు ఇబ్రహీం మహమ్మద్ సోలిహ్‌తో హోరాహోరీగా జరిగిన పోటీలో ముయిజ్జు ఎన్నికైనట్లు అధికారులు ఆదివారం ప్రకటించారు. శనివారం మాల్దీవులు అధ్యక్ష ఎన్నికలు జరిగాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా 86 శాతం ఓటింగ్ నమోదయింది. ముయిజ్జుకి సుమారు 54 శాతం ఓట్లు లభించగా, ప్రస్తుత అధ్యక్షులు మొహమ్మద్ సోలిహ్‌కి 46 శాతం ఓట్లు లభించాయి. పీపుల్స్ నేషనల్ కాంగ్రెస్, ప్రొగ్రెసివ్ పార్టీ ఆఫ్ మాల్దీవ్స్ అనే ప్రతిపక్ష పార్టీల కూటమి తరుపున ముయిజ్జు పోటీ చేశారు. ముయిజ్జు ఎన్నికతో మాల్దీవుల విదేశాంగ విధానంలో తీవ్రమైన మార్పులు రానున్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు. మాల్దీవులులో వచ్చే నెలలో ప్రజాభిప్రాయ సేకరణకు సిద్ధమవుతున్నారు. పార్లమెంటరీ పాలనా వ్యవస్థకు మారాలా.. వద్దా అనే విషయంపై ఈ ప్రజాభిప్రాయ సేకరణ జరగనుంది.

పోరాటాల ద్వారానే హక్కులు
- ఉపాధ్యాయుల సామాజిక, ఆర్థికవృద్ధికి యుటిఎఫ్ కృషి
- సవాళ్లను ఎదుర్కొనేలా సంఘాన్ని తీర్చిదిద్దాలి
- స్వర్ణోత్సవ సభలో వక్తలు



యుటిఎఫ్ స్వర్ణోత్సవ సభలో అభివాదం చేస్తున్న నేతలు

ప్రజాశక్తి- కృష్ణా ప్రతినిధి

'ఈ రోజు ఆర్థికంగా, సామాజికంగా ఉపాధ్యాయుల ఈ స్థాయికి రావడానికి యుటిఎఫ్ జెండా కింద జరిగిన అనేక పోరాటాలు కారణం. ఇందంతా చూసి సంతోషించాలి. గర్వపడాలి. వాటిని గుర్తు చేసుకుంటూ సంబరాలు జరుపుకుంటున్నాం. రాబోయే రోజుల్లో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొనే విధంగా యుటిఎఫ్‌ను తీర్చిదిద్దాలి' అని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) సర్ణోత్సవ ప్రారంభ వేడుకలు కృష్ణా జిల్లా కంకిపాడులోని ఆయానా కన్వెన్షన్ సెంటర్‌లో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఆదివారం జరిగాయి. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ప్రముఖ రాజకీయ విశ్లేషకులు ప్రొఫెసర్ కె.నాగేశ్వర్ మాట్లాడుతూ ప్రభుత్వాలు ఆయాచితంగా ఉపాధ్యాయులకు హక్కులు రాలేదని, యుటిఎఫ్ నిర్వహించిన అనేక పోరాటాల ఫలితంగా హక్కులు కల్పించబడ్డాయనే విషయాన్ని నేటి తరం ఉపాధ్యాయులు తెలుసుకోవాలని అన్నారు. రామిరెడ్డి, వెంకటస్వామి, మైనేని లాంటి గొప్ప నాయకత్వ బాటలో రాష్ట్ర స్థాయి నుంచి మండల స్థాయి వరకు నాయకులు, కార్యకర్తలు ఉపాధ్యాయ ఉద్యమం కోసం ఎందరో జీవితాలను త్యాగం చేశారని, సైద్ధాంతిక పునాది వేశారని గుర్తు చేశారు. రాష్ట్ర విభజన సమయంలో తీసుకున్న సూత్రబద్ధమైన వైఖరి తర్వాత ఆంధ్ర, తెలంగాణ రెండు రాష్ట్రాల్లోనూ యుటిఎఫ్ మరింత బలపడడానికి దోహదపడిందన్నారు. యుటిఎఫ్ ప్రత్యేకత కేవలం ఉపాధ్యాయ హక్కుల కోసం పోరాడడమే కాదని, ఒక సామాజిక స్పృహ, సామాజిక చైతన్యం కలిగి ఉండడమని తెలిపారు. రాబోయే రోజుల్లో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొనేలా సంఘాన్ని తీర్చిదిద్దాలని సూచించారు.

ప్రముఖ సాహితీవేత్త తెలకపల్లి రవి మాట్లాడుతూ మాతృభాషలో ప్రాథమిక విద్య అభ్యసించినప్పుడే విద్యార్థుల్లో సృజనాత్మకత పెరుగుతుందన్నారు. నాడు-నేడు పేరుతో పాఠశాలలను అభివృద్ధి చేసి ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయకుంటే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందదని పేర్కొన్నారు. స్థిరమైన విద్యావిధానం అమలు చేయాలన్నారు. శాసనమండలిలో పిడిఎఫ్ ఫ్లోర్ లీడర్ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ సంఘం నిర్వహించిన పోరాటాలు, ఉద్యమాల కారణంగా 50 సంవత్సరాల్లో ప్రముఖ ఉపాధ్యాయ సంఘంగా యుటిఎఫ్ ఎదిగిందని తెలిపారు. అప్రంటీస్ విధానం రద్దు కోసం యుటిఎఫ్ సహకారంతో ఎనిమిది రోజులపాటు తాను నిరాహారదీక్ష

మిగతా 2లో

బీహార్‌లో రికార్డు స్థాయిలో డెంగీ కేసులు

పాట్నా : బీహార్‌లో డెంగీ కేసులు విజృంభిస్తున్నాయి. సెప్టెంబర్ నెలలో రాష్ట్రంలో 6,146 కేసులు నమోదయ్యాయి. గత ఐదేళ్లలో సెప్టెంబర్‌లో నమోదైన కేసుల విషయంలో ఇదే అత్యధికం. రాష్ట్ర వైద్య విభాగం సమాచారం ప్రకారం బీహార్‌లో ఈ ఏడాదిలో 6,421 డెంగీ కేసులు నమోదు కాగా, సెప్టెంబర్‌లోనే 6,146 కేసులు నమోదయ్యాయి. కేంద్ర ప్రభుత్వ గణాంకాలు ప్రకారం ఈ ఏడాదిలో సెప్టెంబర్ 17 వరకూ బీహార్‌లో డెంగీతో ఏడుగురు మరణించారు. రాష్ట్రంలో శుక్రవారం 416 కేసులు నమోదు కాగా, ఒక్క రాజధాని పాట్నాలోనే 177 కేసులు నమోదయ్యాయి. గత ఏడాది మొత్తంగా బీహార్‌లో 13,972 కేసులు నమోదయ్యాయి. డెంగీకి కారణమయ్యే వైరస్ దేశంలో వేగంగా అభివృద్ధి చెందినట్లు కొన్ని సంస్థలు అధ్యయనంలో వెల్లడయింది. డెంగీ కేసులు విజంభిస్తున్నా భయపడాల్సిన అవసరం లేదని కొంతమంది నిపుణులు చెబుతున్నారు. ఇళ్లు, పరిసరాలను పరిశుభ్రంగా, పొడిగా ఉంచుకోవడం, శరీరాన్ని కప్పి ఉంచుకోవడం ద్వారా డెంగీ వ్యాప్తిని అరికట్టవచ్చునని తెలిపారు. దోమలను నిర్మూలించడం, వాటి సంతానోత్పత్తి ప్రదేశాలను గుర్తించి తొలగించడంతో వ్యాప్తిని అడ్డుకోవచ్చునని చెప్పారు.

స్వేచ్ఛాయుత ఎన్నికలే ప్రజాస్వామ్యానికి రక్ష

- మాజీ ఎన్నికల కమిషనర్ వివిఎస్ సంపత్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

దేశంలో పారదర్శకంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహిస్తేనే ప్రజాస్వామ్యం బలహీనపడకుండా రక్షించబడుతుందని మాజీ కేంద్ర ఎన్నికల కమిషనర్ వివిఎస్ సంపత్ అన్నారు. ఆదివారం విజయవాడలో సిద్ధార్థ కాలేజి ఆడిటోరియంలో సిటిజన్స్ ఫర్ డెమొక్రసి ఆధ్వర్యాన స్వేచ్ఛాయుత ఎన్నికలు- ప్రజాస్వామ్యానికి పట్టుగొమ్మ అనే అంశంపై సదస్సు జరిగింది. ప్రొఫెసర్ ఎంసి దాస్ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో ఓటర్ల జాబితా సవరణ, ఎన్నికల నిబంధనలకు సంబంధించిన అంశాలపై ప్రజలకు చైతన్యం కల్పించేందుకు సిటిజన్ ఫర్ డెమొక్రసి ఎంపవరింగ్ డెమోక్రసి ట్రాన్స్‌ఫర్ టుమారో అన్న వెబ్‌సైట్‌ను ఈ సందర్భంగా వివిఎస్ సంపత్ ప్రారంభించి మాట్లాడారు. దేశంలో వున్న ఎన్నికల వ్యవస్థ చాలా పటిష్టంగా వుందని అన్నారు. రెండేళ్ల ఎమర్జెన్సీ తర్వాత జరిగిన ఎన్నికలను కూడా సమర్ధవంతంగా నిర్వహించామని తెలిపారు. ఎన్నికల సందర్భంగా నియమించే 2000 మంది ఎన్నికల అబ్జర్వర్లు అంతా ఎన్నికల కమిషనర్లుగా భావించి స్వతంత్రంగా పనిచేస్తారని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏవైనా అడ్డంకులు సృష్టించినా వాటిని అధిగమించేలా ఎన్నికల కమిషన్ స్వతంత్రంగా వ్యవహరిస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ ఓటు విలువను తెలుసుకోవాలన్నారు. ఎన్నికలకు ముందు వెబ్‌సైట్‌లో తమ ఓటును చెక్ చేసుకోవాలని సూచించారు.



సభలో మాట్లాడుతున్న మాజీ సిఇసి సంపత్ కుమార్

ఈ సందర్భంగా రాష్ట్ర మాజీ ఎన్నికల కమిషనర్ డాక్టర్ నిమ్మగడ్డ రమేశ్ కుమార్ మాట్లాడారు. దేశంలోని ప్రజలందరూ కోరుకునేది సుపరిపాలనను అని అన్నారు. ప్రజల నుంచి వచ్చిన పన్నుకు జవాబుదారీగా ఉండేదే ప్రభుత్వమని, గెలిచిన తర్వాత ప్రతిపక్షాలను అణచివేయడం ఏ ప్రభుత్వానికీ కుదరదని అన్నారు. సమాజంలోని అన్ని వర్గాలకూ సమానంగా సంక్షేమ ఫలాలు అందాలని అన్నారు. ఓటు హక్కు వినియోగించుకోకపోవడం వల్లే ప్రజాస్వామ్యం బలహీనపడుతోందన్నారు. పట్టణాల్లో తక్కువశాతం ఓటింగ్ నమోదవుతోందని, పౌరులు క్రియాశీలకంగా మారి తప్పకుండా ఓటు వేయాలని కోరారు. ప్రతిపక్ష నేతలు ఇచ్చే సలహాలు, సూచనలను ప్రభుత్వం స్వీకరించాలని అదే నిజమైన ప్రజాస్వామ్యమని అన్నారు. స్థానిక సంస్థలు బలహీనపడితే మిగతా వ్యవస్థలు అన్నీ బలహీనం అవుతాయని అన్నారు.

ఈ సందర్భంగా సిటిజన్స్ ఫర్ డెమొక్రసి అధ్యక్షులు భవాని ప్రసాద్ మాట్లాడారు. మణిపూర్‌లో జరిగిన హింస, ఉత్తర ప్రదేశ్‌లో జరుగుతున్న బుల్డోజర్ తీర్పులు ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. రాజ్యాంగ లక్ష్యాలకు భిన్నంగా వ్యవహరించడం తగదని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి ఎల్‌వి సుబ్రమణ్యం మాట్లాడారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు పౌరుడుగా మన బాధ్యత ఏమిటనేది ప్రతి ఒక్కరూ ప్రశ్నించుకోవాలన్నారు. ప్రజలు చైతన్యవంతులు కావాలని కోరారు. ఈ సదస్సులో నాయకులు వల్లంరెడ్డి లక్ష్మణ్‌రెడ్డి, తదితరులు మాట్లాడారు.


ఆరిలోవ ప్రాంతంలో మాట్లాడుతున్న లోకనాథం, జగ్గునాయుడు

విశాఖ ఉక్కును ప్రయివేటుపరం కానివ్వం : సిపిఎం

ప్రజాశక్తి- ఆరిలోవ, సింహాచలం, గోపాలపట్నం, పెందుర్తి (విశాఖ)

విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ఎట్టి పరిస్థితిలోనూ ప్రయివేటుపరం కానివ్వబోమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.లోకనాథం స్పష్టం చేశారు. విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం సిపిఎం చేపట్టిన ఉక్కు రక్షణ బైక్ యాత్ర 12వ రోజుకు చేరింది. ఆదివారం ఆరిలోవలో ప్రారంభమై యాత్ర తోటగరువు, బిఎన్ఆర్.నగర్, డెయిరీఫాం, ఆదర్శనగర్, రవీంద్రనగర్, టిఐసి పాయంట్, దుర్గాబజార్, రామకృష్ణాపురం, సింహాచలం, గోపాలపట్నం, ఆర్ఆర్ వెంకటాపురం, అప్పలనరసయ్య కాలనీ, అప్పన్నపాలెం, వేపగుంట, కృష్ణరాయపురం, పురుషోత్తపురం మీదుగా చినముసిడివాడ వరకు యాత్ర సాగింది. ఆయా ప్రాంతాల్లో జరిగిన సభల్లో లోకనాథం మాట్లాడుతూ.. ఈ నెల 5న కూర్మన్నపాలెం జంక్షన్‌లో నిర్వహించే ముగింపు సభకు ప్రజలు కుటుంబాలతో తరలిరావాలని కోరారు. స్టీల్‌ప్లాంట్‌లాంటి ప్రభుత్వరంగ సంస్థలు విశాఖపట్నంలో ఉండబట్టే గ్రామీణ ప్రాంతం నుంచి పొట్టచేతపట్టుకొని విశాఖ వలసలు వచ్చిన అనేక మందికి పర్మినెంట్, కాంట్రాక్టు ఉద్యోగాలు లభించాయని తెలిపారు. ఆటో, ముఠా, తోపుడుబండ్లు, మున్సిపల్, షాప్స్, హాస్పిటల్స్‌లో ఉపాధి దొరుకుతోందన్నారు. ఈ పరిశ్రమలు ప్రయివేటుపరమైతే ఉత్తరాంధ్ర మరింత వెనుకబాటుకు గురవుతుందని తెలిపారు. విశాఖ ఉక్కు ప్రయివేటుపరం కాలేదని బిజెపి ఎంపి జివిఎల్.నర్సింహారావు చెప్పడంకాదని, దీనిపై కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. స్టీల్ ప్లాంట్ అమ్మకం ఆపకపోతే మోడీ ప్రభుత్వానికి ఘోరీ కడతామని హెచ్చరించారు. స్టీల్‌ప్లాంట్‌ను కాపాడాల్సిన అధికార వైసిపి ప్రజలను మోసగిస్తూ, మోడీ వద్ద మాట్లాడలేకపోతోందని విమర్శించారు. టిడిపి రాష్ట్రంలో అధికారం చేజిక్కించుకోడానికి, వైసిపి తిరిగి అధికారం నిలుపుకోడానికి ఎత్తుగడలు వేస్తున్నాయని, స్టీల్‌ప్లాంట్ రక్షణ కోసం ఎటువంటి పోరాటం చేయడం లేదన్నారు. అన్యాయాన్ని ప్రశ్నిస్తానన్న జనసేన పార్టీ మోడీ ముందు సాగిలపడిందని విమర్శించారు. సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు మాట్లాడుతూ ప్రజలు, కార్మికుల కోసం ఎర్రజెండా ఎప్పుడూ పోరాటం చేస్తుందని తెలిపారు. యాత్ర సందర్భంగా ఆయాచోట్ల జరిగిన సభల్లో సిపిఎం నాయకులు బి.జగన్, ఆర్‌కెఎస్‌వి.కుమార్, పి.వెంకటరెడ్డి, బి.ప్రభావతి, బి.వెంకటరావు, బి.రమణి తదితరులు పాల్గొన్నారు.

నీతి ఆయోగ్ మోడల్‌లో టైటిల్‌డీడ్

- ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ అండ్ జనరల్ అడ్మినిస్ట్రేషన్‌గా రెవెన్యూ శాఖ
- మంత్రి ధర్మాన ప్రసాదరావు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో



కేంద్ర ప్రభుత్వంలోని నీతిఆయోగ్ వారిచ్చిన మోడల్ ప్రకారం మనమే టైటిల్‌డీడ్ ఇచ్చేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని రాష్ట్ర రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు పేర్కొన్నారు. రెవెన్యూ డిపార్టు మెంట్ పేరును ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ అండ్ జనరల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంట్‌గా మార్చాల్సిన అవసరం ఉందన్నారు. పేరు మార్పు విషయంపై సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి నిర్ణయం తీసుకుంటామన్నారు. విజయవాడ తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో ఎపి రెవెన్యూశాఖ 17వ రాష్ట్ర స్థాయి కౌన్సిల్ సమావేశం ఎపి ఆర్ఎస్ఎస్ఎ రాష్ట్ర అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఆదివారం జరిగింది. సభకు ముఖ్య అతిధిగా హాజరైన మంత్రి ధర్మాన మాట్లాడుతూ రెవెన్యూశాఖలో అనేక సంస్కరణలు అమలు చేసేందుకు సిఎం చర్యలు తీసుకున్నారన్నారు. చుక్కల భూములు, షరతుల భూములు, నిషేధిత భూముల సమస్యలు పరిష్కారం కాబోతున్నాయన్నారు. ఇటీవల ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టాన్ని మరింత శక్తివంతంగా అమలు చేయాల్సిన బాధ్యత రెవెన్యూ ఉద్యోగులదేనన్నారు. గతంలో 30లక్షల ఎకరాల భూమిని ప్రభుత్వం పేదలకు పట్టాలిచ్చిందన్నారు. పేదల భూమిని రక్షణ కోసం 1977లో ప్రొహిబిషన్ ఆఫ్ ట్రాన్స్‌ఫర్ యాక్ట్‌ను తీసుకువచ్చారన్నారు. నిరుపేదలకు సంపూర్ణ హక్కులు కల్పించడం ద్వారా వారి స్థాయి సమాజంలో పెరుగుతుందన్నారు. పిఓటి యాక్ట్ సవరణ చేయడం ద్వారా పేదలకు ఎంతో మేలు చేస్తుందన్నారు. భూముల విషయంలో అప్రమత్తంగా ఉండడంతో పాటు అప్‌డేట్‌గా ఉండాలని లేని పక్షంలో అప్రతిష్టపాలవుతామని మంత్రి తెలిపారు. స్దానికంగా నాయకులు చట్టానికి విరుద్ధంగా ఏదైనా సిఫార్సు చేస్తే సున్నితంగా తిరస్కరించే పద్ధతిని అవలంభించాలన్నారు. గతంలో తాను మంత్రిగా ఎవరైనా అర్జీ పట్టుకుని వస్తే ఏమి రాస్తాము, సింపుల్‌గా ప్లీజ్ ఎగ్జామిన్ అని తాను రాస్తే సిబిఐ తమను తప్పుపట్టిందన్నారు. రెవెన్యూ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించేందుకు తమ ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు.

సిసిఎల్ఎ కమిషనరు జి. సాయి ప్రసాద్ మాట్లాడుతూ ఇప్పటి వరకు గ్రామీణ ప్రాంతాల్లోని మ్యుటేషన్లు రెవెన్యూశాఖలో ప్రధానం కాగా రాబోవు రోజుల్లో పట్టణ ఆస్తులను కూడా (ఓనర్‌షిప్) రిజిస్టర్‌ను తహసీల్దార్లు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. గ్రామ కంఠాల్లోని ఇంటి స్థలాల నిర్వహణలో కూడా ప్రత్యేక రిజిస్టర్‌ను మెయిన్‌టెయిన్ చేయాలన్నారు. త్వరలో ల్యాండ్ టైటిల్ ఆఫీసరు వ్యవస్ద రాబోతుందన్నారు.

ఎపి రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రెవెన్యూ ఉద్యోగులపై పని ఒత్తిడిని తగ్గించాలని, జూన్20ని రెవెన్యూ డే గా ప్రకటించాలని, జిల్లాల్లో ప్రొటోకాల్ కోసం బడ్జెట్‌ను ముందుగానే కేటాయించాలనిఆఫీస్ సబార్డినేట్ ను ంచి డిప్యూటీ కలెక్టర్ వరకు అందరికీ ఉమ్మడి సర్వీస్ రూల్స్ అమలు పరచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమావేశంలో 26 జిల్లాల ఉద్యోగులు హాజరయ్యారు.

క్యాపిటల్ సిటీ ఎపిజెఎసి అమరావతి నూతన కార్యవర్గం

రాజధాని కేంద్రంలోని హెచ్ఒడిలో పనిచేస్తున్న ఉద్యోగులతో ఆదివారం నూతన కమిటీని ప్రకటించారు. సిటీ కమిటీ ఛైర్మన్‌గా ఆర్ దుర్గా ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా మందపాటి శంకరరావు, అసోసియేట్ ఛైర్మన్‌గా కోసూరి సురేంద్ర, కోశాధికారిగా బి.విజయరాఘవతో పాటు మరో 20మందితో కమిటీని ఎన్నుకున్నారు.

మణిపూర్‌లో ఇంకా ఎందుకు పర్యటించలేదు

- మోడీని ప్రశ్నించిన చిదంబరం

రామేశ్వరం : మణిపూర్‌లో గత 150 రోజుల నుంచి హింసాకాండ కొనసాగుతున్నా.. ఆ రాష్ట్రంలో ఇంకా ఎందుకు పర్యటించలేదని ప్రధానమంత్రి నరేంద్ర మోడీని కాంగ్రెస్ నాయకులు, కేంద్ర మాజీ మంత్రి పి. చిదంబరం ప్రశ్నించారు. ఈ 150 రోజుల్లో వివిధ దేశాలు, దేశంలోని అనేక రాష్ట్రాలను సందర్శించిన మోడికీ మణిపూర్ వెళ్లడానికి మాత్రం సమయం దొరకలేదని విమర్శించారు. కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకూ రాహుల్ నిర్వహించిన పాదయాత్రకు సంవత్సరం పూర్తయిన సందర్భంగా రామేశ్వరంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో చిదంబరం ప్రసంగించారు. మణిపూర్‌లో పరిస్థితి ఇంకా అదుపులోకి రాకపోవడం దురదృష్టకరమని అన్నారు. సుమారు 60 వేల మంది తమ సొంత రాష్ట్రంలో శరణార్థులుగా జీవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భద్రతా సిబ్బంది కూడా (అస్సాం రైఫిల్స్, మణిపూర్ పోలీసులు) ఒకరితో ఒకరు ఘర్షణ పడుతున్నారని చిదంబరం ఆరోపించారు. మణిపూర్‌లో పరిస్థితిని నియంత్రించలేకపోవడానికి బిజెపి, ప్రధాని మోడీనే కారణమని విమర్శించారు. కేంద్రం, మణిపూర్‌ల్లో బలహీనమైన పాలన ఉందని ఆరోపించారు. ప్రధానిమోడీ తన పదవి నుంచి తప్పుకోవాలని డిమాండ్ చేశారు. మణిపూర్ పరిస్థితిని ప్రతిపక్షాలు ఎన్నిసార్లు లేవనెత్తినప్పటికీ ప్రధాని పట్టించుకోలేదని విమర్శించారు. 2024 ఎన్నికల్లో బిజెపిని ఓడించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

132 పథకాలు వెనక్కు

- గ్రామీణ పథకాలపై అధికారుల నిర్లక్ష్యం
- మూడేళ్లయినా ప్రారంభంకాని పథకాలు
- రాష్ట్రంపై సీరియస్ అయిన నాబార్డ్

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధికి కీలకంగా ఉండే అనేక ప్రాజెక్టులపై అధికారుల నిర్లక్ష్యం శాపంగా మారుతోంది. పనులకు నిధులు వచ్చినా వాటిపై శ్రద్ధ లేకపోవడంతో అవి రద్దు కానున్నాయి. ఇదే అంశాన్ని ఆయా పథకాలకు రుణమిచ్చిన నబార్డ్ కూడా రాష్ట్ర ప్రభుత్వానికి తేల్చిచెప్పింది. గ్రామీణ మౌళికాభివృద్ధి నిధుల (ఆర్ఐడిఎఫ్) నుంచి ఇచ్చిన ఈ పథకాలకు రుణ జాబితాల నుంచి తొలగిస్తున్నట్లు తన లేఖలో స్పష్టం చేసింది.

ఆర్ఐడిఎఫ్‌కు సంబంధించి 22 నుంచి 25 ట్రెంచిల ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా వందల పథకాలకు రుణాలు కేటాయించింది. ఇందులో మూడు లక్ష రూపాయల నుంచి తొమ్మిది కోట్ల రూపాయల వరకు పనులు ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనల మేరకు ఈ పనులకు నబార్డ్ రుణాలను కేటాయించింది. ప్రధానంగా జూనియర్ కళాశాలల నిర్మాణం, గురుకుల పాఠశాలల నిర్మాణం, అంగన్వాడీ కేంద్రాలు, పశు వైద్య కేంద్రాల ఏర్పాటు, గ్రామీణ లైవ్‌స్టాక్ యూనిట్ల ఏర్పాటు, బ్రీడ్ బ్యాంక్, మినీ ఎత్తిపోతల పథకాలు, పబ్లిక్ వాటర్ వర్క్స్, తాగునీటి పథకాలకు మరమ్మతులు, పాలిటెక్నిక్ కళాశాలలు, పలు వ్యవసాయ, ఆక్వాకల్చర్, పశుసంవర్ధక లాబొరేటరీల నిర్మాణం వంటివి చేపట్టేందుకు ఈ రుణాలను మంజూరు చేసింది.

అయితే ఈ పథకాలను మూడేళ్ళ గడిచిపోయినప్పటికీ కనీసం పనులు కూడా ప్రారంభం కాకపోవడంతో నబార్డ్ వీటిని రద్దు చేయాలని నిర్ణయించింది. సాధారణంగా గ్రామాల్లో ఇటువంటి పథకాలకే ఎక్కువ ప్రాధాన్యత ఉంటుంది. చిన్న చిన్న మొత్తాలతోనే ఎక్కువ పనులు చేసేందుకు ఆస్కారం ఉంటుందని అధికారులు అంగీకరిస్తున్నారు. ఈ పథకాలకు నిధులు వస్తున్నా పనులు మాత్రం చేపట్టకపోవడం వల్ల గ్రామాల్లో అభివృద్ధి కనిపించడం లేదన్న భావన వ్యక్తమవుతోంది. 132 పథకాలను రద్దు చేయాలని నబార్డ్ నిర్ణయించుకోవడంపై ఆర్థికశాఖ ఆందోళన వ్యక్తం చేస్తోంది. దీనివల్ల వెనక్కు మళ్లే నిధులు అతి తక్కువగానే ఉన్నప్పటికీ, దీని ప్రభావం ఇతర పెద్ద పథకాలపై పడుతుందన్న భావాన్ని ఆర్థికశాఖ వ్యక్తం చేస్తోంది. మరోసారి నబార్డ్‌తో చర్చించి పథకాల రద్దు నిర్ణయం వెనుకకు తీసుకోవాలని కోరే అవకాశాలున్నాయని సమాచారం.

సమ్మె యథాతథం

- అంగన్‌వాడీ జెఎసి

ప్రజాశక్తి- హైదరాబాద్ బ్యూరో

అంగన్‌వాడీల సమ్మె యథాతథంగా కొనసాగుతుందని అంగన్‌వాడీ జెఎసి ప్రకటించింది. సమ్మె విరమిస్తున్నట్టు సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాన్ని అంగన్‌వాడీలు నమ్మొద్దని కోరింది. మరింత పట్టుదలతో సమ్మె కొనసాగించాలని, ఈ నెల నాలుగో తేదీన తలపెట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చింది. ఆదివారం హైదరాబాద్‌లో జెఎసి సమావేశం జరిగింది. అందులో అంగన్‌వాడీల జెఎసి రాష్ట్ర నేతలు పి.జయలక్ష్మి, కె.సునీత (సిఐటియు), ఎన్.కరుణకుమారి, ఎం.సాయిశ్వరి, కె.చందన (ఎఐటియుసి)లతోపాటు ఎఐటియుసి జాతీయ నాయకులు బివి విజయలక్ష్మి, రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎండి.యూసఫ్, ఎస్.బాలరాజు, సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్, కె.ఈశ్వరరావు, ఎఐటియుసి కార్యదర్శి టేకుమల్ల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు. అనంతరం వివరాలను మీడియాకు వివరించారు. మంత్రి టి.హరీశ్‌రావు నివాసంలో అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ జెఎసి, సిఐటియు, ఎఐటియుసి రాష్ట్ర నాయకత్వంతో చర్చలు జరిగాయని చెప్పారు. వేతనాలకు సంబంధించి సిఎంతో మాట్లాడి, పిఆర్‌సి ప్రకటించినప్పుడు అంగన్‌వాడీలకూ పెంచుతామని ఆయన హామీ ఇచ్చారని తెలిపారు. రిటైర్మెంట్ బెనిఫిట్లకు సంబంధించి జెఎసి అడుగుతున్నట్టుగా కాకుండా, కనీసం స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ చెప్పినట్టయినా టీచర్‌కు రూ.2 లక్షలు, హెల్పర్‌కు లక్ష రూపాయలు ఇవ్వాలని కోరినా పరిశీలిస్తామని మాత్రమే చెప్పారన్నారు. గ్రాట్యూటీకి సంబంధించి ఇప్పుడు ఇవ్వడం సాధ్యం కాదని తేల్చి చెప్పారని తెలిపారు. వేతనాల పెంపు, ఇతర డిమాండ్లపై నిర్దిష్ట హామీ ఇవ్వాలని మంత్రిని కోరితే 'సమ్మె విరమించండి... పరిశీలిస్తాం' అని చెప్పారని వివరించారు. ఈ నేపథ్యంలో సిఐటియు, ఎఐటియుసిలకు అనుబంధంగా ఉన్న అంగన్‌వాడీ యూనియన్ల సమావేశాలు జరిగాయన్నారు. ప్రభుత్వం నుంచి స్పష్టమైన హామీ రాని నేపథ్యంలో సమ్మె కొనసాగించాలని అంగన్‌వాడీలంతా తేల్చి చెప్పారని తెలిపారు. జెఎసి నాయకత్వం కూడా చర్చించుకొని సమ్మెను కొనసాగించాలని నిర్ణయించిందని చెప్పారు.

తెలంగాణకు పసుపు బోర్డు, గిరిజన విశ్వవిద్యాలయం

- ప్రధాని మోడీ ప్రకటన
- బిఆర్ఎస్, మజ్లిస్‌లు ప్రయివేట్ లిమిటెడ్ కంపెనీలా ప్రభుత్వాన్ని నడుపుతున్నాయి

ప్రజాశక్తి- హైదరాబాద్ బ్యూరో

తెలంగాణ రాష్ట్రంలో పసుపు బోర్డు, గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రకటించారు. తెలంగాణ పసుపు రైతుల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కరోనా తర్వాత పసుపు గొప్పదనం ప్రపంచానికి తెలిసిందని, పసుపుపై పరిశోధనలు పెరిగాయని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం మహబూబ్‌నగర్‌లో ఆదివారం పర్యటించిన మోడీ.... రూ.13,500 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్స వాలు చేశారు. అనంతరం జరిగిన ప్రజాగర్జన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ ములుగు జిల్లాలో రూ.900 కోట్లతో సమ్మక్క-సారక్క ట్రైబల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. హైవేల నిర్మాణంతో అన్ని రాష్ట్రాలతో తెలంగాణ అనుసంధానం పెరిగిందన్నారు. దేశంలో నిర్మించే ఐదు టెక్స్‌టైల్ పార్కుల్లో తెలంగాణకు ఒకటి కేటాయించామని, హన్మకొండలో నిర్మించే టెక్స్‌టైల్ పార్క్‌తో వరంగల్, ఖమ్మం ప్రజలకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు. తెలంగాణలోని బిఆర్ఎస్ సర్కారు స్టీరింగ్ మజ్లిస్ చేతిలో ఉందని విమర్శించారు. అవినీతి, కమీషన్లకు పేరుగాంచిన ఆ రెండు కుటుంబాలూ రాష్ట్రంలో ప్రభుత్వాన్ని నడుపుతున్నాయని దుయ్యబట్టారు. బిఆర్ఎస్, ఎంఐఎం పార్టీలు ప్రయివేటు లిమిటెడ్ కంపెనీల మాదిరిగా ప్రభుత్వాన్ని నడుపుతున్నాయని విమర్శించారు. ఆ కంపెనీలో డైరెక్టర్, మేనేజర్, సెక్రటరీ అన్ని పదవులూ ఆ కుటుంబ సభ్యులవేనని ఎద్దేవా చేశారు. కొన్ని అవసరాల కోసం కొందరిని సహాయకులుగా నియమించుకున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ఎంపిలు కె.లక్ష్మణ్, బండి సంజయ్, ఎమ్మెల్యేలు ఈటల రాజేందర్, రఘునందన్ రావు, మాజీ మంత్రి డికె అరుణ తదితరులు పాల్గొన్నారు.


సభలో అభివాదం చేస్తున్న ప్రధాని మోడీ


సభలో మాట్లాడుతున్న ప్రొఫెసర్ నాగేశ్వరరావు, హాజరైన ఉపాధ్యాయులు

పోరాటాల ద్వారానే హక్కులు

(మొదటి పేజీ తరువాయి)

చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేసేందుకు కృషి చేయాల్సి ఉందన్నారు. ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సంఘం మరింత సామాజిక స్పృహతో పనిచేయాలని, సంఘ నాయకులు, కార్యకర్తలు బాధ్యతలను చక్కగా నెరవేర్చుతూ హక్కుల కోసం పోరాడాలని సూచించారు. ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ మాట్లాడుతూ సిపిఎస్ రద్దుకు పోరాడుతుంటే ప్రభుత్వం మొండిగా సిపిఎస్ కన్నా ప్రమాదకరమైన జిపిఎస్ విధానాన్ని తీసుకొచ్చిందని విమర్శించారు. ఒపిఎస్ సాధించడమే సంఘ కర్తవ్యంగా ఉండాలన్నారు.

యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు అధ్యక్షోపన్యాసం చేస్తూ కేంద్ర ప్రభుత్వం నూతన జాతీయ విద్యావిధానం పేరుతో విద్యారంగాన్ని ప్రయివేటీకరించేందుకు పూనుకుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయకుండా పాఠశాలలను విలీనం చేసి, టీచర్ పోస్టులు కుదిస్తోందని తెలిపారు. పాఠశాల విద్య బలోపేతం కావాలంటే అందరూ మరింత కష్టపడి పనిచేయాలని, ఉపాధ్యాయ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లాలని కోరారు. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఎస్.ఎస్.ప్రసాద్ మాట్లాడుతూ జిపిఎస్ విధానాన్ని వ్యతిరేకిస్తూ, రాబోయే రోజుల్లో ఒపిఎస్ సాధనకు కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. పాఠశాలల విలీనాన్ని నిలిపివేయాలని, డిఎస్‌సి నోటిఫికేషన్ వెంటనే విడుదల చేసి ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్వర్ణోత్సవ సంవత్సరాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సంఘ పూర్వ అధ్యక్షులు కె.జోజయ్య తొలుత సంఘ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం అమరవీరుల స్తూపానికి నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సభలో యుటిఎఫ్ స్వర్ణోత్సవాల లోగోను సంఘ రాష్ట్ర పూర్వ కార్యదర్శి చిట్టిబాబు, సంఘం విడుదల చేసిన గోల్డ్ కాయిన్‌ను కెఎస్ లక్ష్మణరావు ఆవిష్కరించారు. సిద్ధార్థ మహిళా డిగ్రీ కళాశాల బాలికల సాంస్కృతిక ప్రదర్శనలు, కళాకారుల గీతాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో తెలంగాణ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జంగయ్య, ప్రధాన కార్యదర్శి చావా రవి, యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ, 26 జిల్లాల రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, బాధ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రాడికల్ సిక్కుల తీరును ఖండించిన గురుద్వారా

గ్లాస్గో : భారత్ దౌత్యవేత్తను అడ్డుకున్న రాడికల్ సిక్కుల తీరును లండన్‌లోని గురుద్వారా ఆదివారం తీవ్రంగా ఖండించింది. భారత్ హై కమిషనర్ విక్రమ్ దొరైస్వామిని రాడికల్ సిక్కు గ్రూపులు అడ్డుకున్న సంగతి తెలిసిందే. అన్ని కమ్యూనిటీలు, వ్యక్తులను గురుద్వారా అనుమతిస్తుందని పేర్కొంది. గుర్తుతెలియని వ్యక్తుల క్రమరహిత ప్రవర్తను ఖండించింది. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేసింది. 2003, సెప్టెంబర్ 29న గ్లాస్గో గురుద్వారాలో భారత దౌత్యవేత్తను కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు గ్లాస్గో గురుద్వారాలోకి రానీయకుండా అడ్డుకున్నారు. దీంతో వారు గురుద్వారా ప్రాంగణం నుండి వెనుతిరగాలని నిర్ణయించుకున్నారని గ్లాస్గో గురుద్వారా గురు గ్రంథ్ సాహిబ్ సిక్కు సభ ఆ ప్రకటనలో పేర్కొంది. సిక్కు ప్రార్ధనా స్థలమైన గురుద్వారా యొక్క శాంతియుత కార్యకలాపాలకు అంతరాయం కలిగించే ఇటువంటి క్రమరహిత ప్రవర్తనను తీవ్రంగా ఖండిస్తుందని ఆ ప్రకటన పేర్కొంది. ఈ ఏడాది జూన్‌లో ఖలిస్తానీ నేత హర్‌దీప్‌సింగ్ నిజ్జర్ హత్యలో భారత ప్రభుత్వం ఏజెంట్ల ప్రమేయం ఉందని కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో ఆరోపించడంతో భారత్, కెనడాల మధ్య దౌత్యపరమైన వివాదాలు ప్రారంభమైన సంగతి తెలిసిందే.

మణిపూర్ రైతులకు పరిహారం

ఇంఫాల్ : రాష్ట్రంలో కొనసాగుతున్న హింసాకాండతో నష్టపోయిన రైతులకు మణిపూర్ ప్రభుత్వం రూ.38.06 కోట్లు నష్ట పరిహారం ఇవ్వాలని నిర్ణయం తీసుకుంది. మే 3 నుంచి జరుగుతున్న హింసాకాండ కారణంగా రాష్ట్రంలో 9,719 హెక్టార్ల భూమిలో పంట నష్టం జరిగిందని ఒక స్వతంత్ర రైతు సంఘం నిర్వహించిన సర్వే ఆధారంగా ప్రభుత్వం అంచనాకు వచ్చింది.

తక్కువ ఆదాయ దేశాల్లో

'బెడాక్విలిన్'పై పేటెంట్ అమలు చేయం

- జాన్సన్ అండ్ జాన్సన్

న్యూఢిల్లీ : ప్రపంచంలోని 134 తక్కువ, మధ్య ఆదాయ దేశాల్లో బెడాక్విలిన్ ఔషధంపై పేటెంట్ హక్కును అమలు చేయబోమని అమెరికాకు చెందిన ఔషధ తయారీ సంస్థ జాన్సన్ అండ్ జాన్సన్ ప్రకటించింది. బెడాక్విలిన్ ఔషధాన్ని క్షయ లేదా టిబి చికిత్సకు అనుమతించిన మొట్టమొదటి ఔషధం. ఇతర టిబి ఔషధాల కంటే తక్కువ విషపూరితమైనదని, ఎక్కువ ప్రభావవంతమైనదని గుర్తింపు తెచ్చుకుంది. ఈ ఔషధానికి జాన్సన్ అండ్ జాన్సన్ చేసుకున్న సెకండరీ పేటెంట్ దరఖాస్తును ఇండియన్ పేటెంట్ ఆఫీస్ తిరస్కరించడంతో పాటు ఈ ఔషధంపై ద్వితీయ పేటెంట్లను కొనసాగించవద్దని ప్రపంచ దేశాల నుంచి ఒత్తిడి వస్తున్న నేపథ్యంలో సంస్థ ఈ ప్రకటన చేసింది. ఈ ప్రకటనతో బెడాక్విలిన్‌కు సరిపోయే జెనరిక్ వెర్షన్ల తయారు చేయడానికి మార్గం సుగమం అవుతుంది. ఈ విజయం టిబి కార్యకర్తలు, పౌర సమాజం, ప్రజారోగ్యానికి ప్రాధాన్యతనిచ్చే దేశాల నిరంతర ప్రయత్నాలకు నిదర్శమని అంతర్జాతీయ మానవతా సంస్థ మెడిసిన్స్ సాన్స్ ఫ్రాంటియర్స్ (ఎంఎస్ఎఫ్) ఒక ప్రకటనలో తెలిపింది. మరోవైపు.. బెడాక్విలిన్‌పై జాన్సన్ అండ్ జాన్సన్ తన పేటెంట్ హక్కును వదులుకోవడంతో ఈ ఔషధానికి జెనరిక్ వెర్షన్లను తీసుకునిరావడానికి భారతీయ కంపెనీలు లుపిన్, నాట్కో, మాక్లియోడ్స్ సన్నాహాలు చేస్తున్నాయని సమాచారం.

వేతనాల్లోనూ వివక్షే ...!

(మొదటి పేజీ తరువాయి)

లభిస్తోంది. ఈ విభాగంలో పురుషులతో పోలిస్తే మహిళల సంపాదన చాలా తక్కువగా ఉంది. పురుషులు సగటున 12,099 రూపాయలు సంపాదిస్తుండగా, మహిళలకు కేవలం 4,809 రూపాయలు మాత్రమే దక్కుతున్నట్లు ఈ అధ్యయనం తేల్చింది. చిన్న వ్యాపారులు చేసుకునే మహిళలు అధిక వివక్షకు గురికావాల్సివస్తోంది. వీరికి రుణాలు లభించడం కూడా కష్టమవుతుంది. కుల,మతాలకు అతీతంగా మహిళల పట్ల ఈ వివక్ష కొసాగుతోంది.

క్యాజువల్ వేతనాల్లో ...

క్యాజువల్ వేతనాల విభాగంలో ఎస్‌సి.ఎస్‌టిలకు రోజుకు సగటున 309 రూపాయల వేతనం లభిస్తుండగా, ఇతరులకు 344 రూపాయలు లభిస్తుంది. మొత్తంమీద పురుషులకు 358 రూపాయలు వేతనం వస్తుండగా. స్త్రీలకు 230 రూపాయలు మాత్రమే లభిస్తున్నాయి.

ఎక్కువ ఆదాయం సంపాదిస్తున్నప్పటికీ మహిళలు పురుషుల కన్నా కొంత వెనుకబాటుకు గురై ఉన్నారని ఈ అధ్యయనం పేర్కొంది. తరతరాలుగా సమాజంలో పేర్కొన్న భావజాలం దీనికి కారణమని నిర్ధారించింది. మూడవ, నాల్గవ దశకంలో ముస్లింల సంపాదన హిందువుల సంపాదనలో 94 శాతంగా ఉండేదని ప్రస్తుతం అది 74 శాతానికి పడిపోయిందని నివేదిక తెలిపింది. కొన్ని పనుల్లో ముస్లింలు హిందువుల కన్నా ఎక్కువ ఆదాయం సంపాదిస్తున్నప్పటికీ వెనుకబాటుతనం మాత్రం ముస్లింలలోనే అధికంగా ఉందని నివేదిక పేర్కొంది. హిందు, ముస్లిం కార్మికుల మధ్య పెరుగుతున్న ఈ అంతరం ఆందోళన కరంగా ఉందని నివేదిక పేర్కొంది.

నేటి నుండి ప్రజారక్షణ భేరి

(మొదటి పేజీ తరువాయి)

దేశం పేరునే మార్చడానికి సిద్ధమైందని విమర్శించారు.

మోడీ వత్తాసుతోనే జగన్ పాలన మోడీ వత్తాసుతోనే జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలపై భారాలు మోపుతూ అడ్డగోలు పాలన సాగిస్తున్నాడని విమర్శించారు. మోడీని ఓడిస్తేనే రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి పాలన అంతమవుతుందని తెలుగుదేశం పార్టీ గుర్తించాలని అన్నారు. టిడిపి పతనమే బిజెపి లక్ష్యమన్న వాస్తవాన్ని గుర్తించకుండా టిడిపి మోడీ వెంటపడుతోందని విమర్శించారు. అనేక రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీలను బిజెపి మింగేసిందన్నారు. కేంద్రం వత్తిడికి తలొగ్గిన రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపై అనేక రూపాల్లో విద్యుత్ భారాలు మోపుతోందని విమర్శించారు. స్కిల్ స్కాం కేసులో బిజెపి సహకారం లేకుండా టిడిపి అధినేత చంద్రబాబును అరెస్టు చేసే పరిస్థితిలేదన్నారు. ఈ స్కాంపై ముందుగా ఉప్పందించిన బిజెపి ఆ తర్వాత తమకు సంబంధంలేనట్లుగా నటిస్తోందన్నారు.

జగన్, అదానీ ఎందుకు కలిశారు?

తాటిచెట్టు ఎందుకు ఎక్కావంటే దూడ మేతకు అన్నట్టుగా ఉంది అదానీ, జగన్ కలయికపై వైసిపి స్పందన అని అన్నారు. అదానీ రహస్యంగా వచ్చి జగన్‌ను కలుసుకోవడంలో రాష్ట్ర వనరుల్ని, సంపదను కాజేయడానికేనని శ్రీనివాసరావు విమర్శించారు. దీనిపై జగన్ నోరు విప్పాలని, వాస్తవాలు చెప్పాలని డిమాండ్ చేశారు.

నవంబరు 7న బహిరంగ సభకు జనసమీకరణ

ఈ సమావేశంలో సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డివి కృష్ణ మాట్లాడుతూ నవంబరు 7వ తేదీన విజయవాడలో జరిగే రాష్ట్రస్థాయి బహిరంగ సభకు జన సమీకరణ చేయాలని పిలుపునిచ్చారు. అందుకు ముందుగా అక్టోబర్ 28 నుంచి 31వ తేదీ వరకు నియోజకవర్గాల వారీగా ఏడు జాతాలు నిర్వహించాలన్నారు. అన్ని వర్గాల ప్రజల్లో విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు. ఇందుకు పూర్తిస్థాయిలో కేంద్రీకరణ జరగాలన్నారు. ఆయా నియోజకవర్గాల్లో నెలకొన్న స్థానిక సమస్యలపై ఉద్యమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్ బాబూరావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కె శ్రీదేవి, పివి ఆంజనేయులు, ఎన్‌సిహెచ్ శ్రీనివాస్, బోయి సత్యబాబు, కోట కల్యాణ్, ఎం నాగేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

నేడు చంద్రబాబు, భువనేశ్వరి దీక్ష

- ఢిల్లీలో లోకేష్ నిరశన

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

స్వతంత్ర భారతదేశం ప్రసాదించిన ప్రజాస్వామ్యాన్ని మంటగలిపి, రాజ్యాంగ విరుద్ధ పరిపాలన చేస్తున్న జగన్‌మోహన్‌రెడ్డి నిరంకుశ విధానాలను నిరసిస్తూ ఈ నెల 2న గాంధీ జయంతి సందర్భంగా రాజమండ్రి సెంట్రల్ జైలులో టిడిపి అధ్యక్షులు చంద్రబాబునాయుడు నిరాహారదీక్ష చేపట్టనున్నారు. నారా భువనేశ్వరి రాజమండ్రిలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు "సత్యమేవ జయతే" పేరుతో నిరాహారదీక్ష చేపట్టనున్నారు. ఢిల్లీలోని 10, లోధి ఎస్టేట్‌లో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ దీక్ష చేయనున్నారు. ఈ దీక్షలకు మద్దతుగా రాష్ట్రవ్యాప్తంగా 175 నియోజకవర్గాల్లో పార్టీ నాయకులు, మహాత్మాగాంధీకి నివాళులర్పించి సంఘీభావంగా నిరాహారదీక్షలు చేయాలని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు పిలుపునిచ్చారు. పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని నిరాహార దీక్ష కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఐసిడిఎస్ బలోపేతం

- అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అఖిల భారత ఉపాధ్యక్షురాలు ఎస్. వరలక్ష్మి



ఆదివారం విజయవాడలో జరిగిన సదస్సులో మాట్లాడుతున్న వరలక్ష్మి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఐసిడిఎస్‌ను బలోపేతం చేయాలని అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అఖిల భారత ఉపాధ్యక్షులు ఎస్ వరలక్ష్మి డిమాండ్ చేశారు. కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం ఐసిడిఎస్‌కు బడ్జెట్ పెంచకుండా సంస్కరణల్లో భాగంగా మిషన్‌మోడ్ పేరుతో అంగన్‌వాడీ సెంటర్లను కుదించే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. విజయవాడ బందరు రోడ్డులోని బాలోత్సవ భవన్‌లో "అంగన్‌వాడీల హక్కులకై పోరాడుదాం - ఆహారం- ఆరోగ్యం- విద్య కోసం ఐసిడిఎస్‌ను కాపాడుకుందాం" పేరుతో జి.బేబీరాణి అధ్యక్షతన ఆదివారం రాష్ట్ర సదస్సు జరిగింది. సభలో వరలక్ష్మి మాట్లాడుతూ ఐసిడిఎస్‌ని ప్రధాన మంత్రి పోషణ్ పేరుతో మార్చాలని చూస్తున్నారని, ఇది ఐసిడిఎస్ లక్ష్యానికి విరుద్ధమని అన్నారు. దేశంలో 33 లక్షల మంది పిల్లలు పోషకాహారలోపంతో బాధపడుతున్నారన్నారు.

17.5 లక్షల మంది తీవ్ర పోషకాహారలోపంతో బాధపడుతున్నారని, ఇలాంటి పరిస్థితుల్లో కేంద్రం బడ్జెట్‌లో నిధులు తగ్గించడాన్ని ఆమె తప్పుపట్టారు. అంగన్‌వాడీ వర్కర్లకు, హెల్పర్లకు రూ.21వేలు వేతనం ఇస్తే బడ్జెట్‌లో లక్ష కోట్లు సరిపోతుందన్నారు. శత కోటీశ్వరులపై సంపద పన్ను 2శాతం విధిస్తే రూ.38 లక్షల కోట్లు ప్రభుత్వానికి వస్తుందని, ఇందులో లక్ష కోట్లు కేటాయిస్తే అంగన్‌వాడీలు, ఆశా, మధ్యాహ్న భోజన కార్మికులను రెగ్యులర్ చేయవచ్చన్నారు. ఈ విషయంమీద మనం లోతైన చర్చ చేయాలని వరలక్ష్మి పేర్కొన్నారు.

సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నరసింగరావు మాట్లాడుతూ అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయన్నారు. రైతు పోరాటాల స్ఫూర్తితో అంగన్‌వాడీలు ఐక్య ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు.

అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సుబ్బరావమ్మ మాట్లాడుతూ కనీస వేతనాలు రూ.26 వేలు ఇవ్వాలని, గ్రాట్యూటీ అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హెల్పర్స్ ప్రమోషన్స్ వయసు 50 సంవత్సరాలకు పెంచాలని, రాజకీయ జోక్యం అరికట్టాలని అన్నారు. సర్వీస్‌లో ఉండి చనిపోయిన కుటుంబంలో ఒకరికి ఉద్యోగం బీమా అమలు చేయాలని, లబ్ధిదారుల మెనూ చార్జీలు పెంచాలని, అక్టోబరు 1నుంచి ఎఫ్‌ఆర్‌ఎస్ యాప్ అమలు నిలిపివేయాలని పెట్టిన తీర్మానాన్ని సభ ఆమోదించింది.

ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి.రమాదేవి మాట్లాడుతూ చలో విజయవాడను సక్సెస్ చేశామన్నారు. ఎవరు అధికారంలోకి వచ్చినా అంగన్‌వాడీల పట్ల మీ వైఖరేమిటని ప్రశ్నించాలని అన్నారు. అంగన్‌వాడీలను అరెస్ట్ చేస్తే ప్రధాన ప్రతిపక్షమైన టిడిపి ఎందుకు రోడ్లమీదకు రాలేదని ఆమె ప్రశ్నించారు.

ఐలు రాష్ట్ర నాయకులు సుధాకర్ మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్‌వాడీల మీద నిర్బంధం పెంచిందని, ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తున్నారని విమర్శించారు. అంగన్‌వాడీల పోరాటానికి తమ మద్దతు ఉంటుందన్నారు. ఈ సదస్సులో రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నాగశేషు, లక్ష్మీదేవి, సుప్రజ, శ్రీదేవి, చంద్రావతి, అన్నపూర్ణ, మల్లేశ్వరి, బేబీరాణి, రేఖా, దీప్తి పాల్గొన్నారు.

అప్పుల బాధతో ఆటో డ్రైవర్ ఆత్మహత్య

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్

అప్పుల భారం పెరిగి, వడ్డీలు చెల్లించలేక ఓ ఆటోడ్రైవర్ ఆత్మహత్య చేసుకున్న సంఘటన చిత్తూరులో ఆదివారం చోటు చేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. చిత్తూరుకు చెందిన ఆటో డ్రైవర్ పురుషోత్తం ఆచారి (45) నగరంలోని వైఎస్ఆర్ కాలనీలో నివాసముండేవారు. చేసిన అప్పులు తీర్చలేకపోవడంతో అప్పు ఇచ్చిన వేలాయుధం కోర్టులో కేసు వేయడంతో అప్పు వడ్డీల కింద వారు వైఎస్ఆర్ కాలనీలోని (ప్రస్తుత విలువ) రూ.3 లక్షలు విలువ చేసే ఇంటిని జమ చేసుకున్నారు.ఆయన భార్య తన ఇద్దరు పిల్లలను వదిలి పుట్టింటికి వెళ్లిపోయింది. మనస్తాపానికి గురై ఆదివారం ఇంట్లో ఉరి వేసుకుని ఆచారి ఆత్మహత్య చేసుకున్నారు.

'గుండ్లకమ్మ' గేట్లకు మరమ్మతులు చేపట్టాలి

రైతు, కౌలు రైతు సంఘాల ఆధ్వర్యంలో పాదయాత్ర

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు (ప్రకాశం జిల్లా)



పాదయాత్ర సందర్భంగా మాట్లాడుతున్న కృష్ణయ్య

గుండ్లకమ్మ ప్రాజెక్టు గేట్లకు మరమ్మతులు చేపట్టడంలో ప్రభుత్వం విఫలమైనట్లు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య విమర్శించారు. ప్రాజెక్టు గేట్లు దెబ్బతిని 15 నెలలు దాటినా నేటికీ మరమ్మతులు పూర్తి చేయకపోవడం ఏమిటని ప్రశ్నించారు. గుండకమ్మ ప్రాజెక్టు గేట్లకు మరమ్మతులు చేపట్టాలని, కాలువల్లో పూడికను తొలగించాలని డిమాండ్ చేస్తూ రైతు, కౌలు రైతు సంఘాల ఆధ్వర్యంలో నాగులుప్పలపాడు నుంచి గుండ్లకమ్మ జలాశయం వరకు ఆదివారం పాదయాత్ర నిర్వహించారు. పాదయాత్రను ఆచార్య రంగా కిసాన్ సంస్థ కన్వీనర్ చుంచు శేషయ్య ప్రారంభించారు ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ.. బడ్జెట్‌లో ఇరిగేషన్‌కు రూ.11 వేల కోట్లు కేటాయించి, కేవలం రూ. 3,400 కోట్లు మాత్రమే ఖర్చు చేశారన్నారు. ప్రాజెక్టు గేట్లు మరమ్మతులకు గురికావడంతో సుమారు 80 వేల ఎకరాలల్లో సాగు ప్రశ్నార్థకంగా మారిందని తెలిపారు. కనీసం ఆరుతడి పంటలకు నీరు వస్తుందో లేదోనని రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు. అనంతరం పాదయాత్ర నాగులుప్పలపాడు నుంచి పోతవరం, నిడమానూరు, గ్రోత్ సెంటరు మీదుగా గుండ్లకమ్మ జలాశయం వరకూ సాగింది. ఈ కార్యక్రమంలో కౌలురైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కె.మాబు, వి. బాలకోటయ్య, ఉపాధ్యక్షులు టి. శ్రీకాంత్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి పమిడి వెంకట్రావు, ఉపాధ్యక్షులు జె. జయంతిబాబు, చుండూరి రంగారావు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు జాలా అంజయ్య, వివిధ గ్రామాల రైతులు, కౌలు రైతులు పాల్గొన్నారు.

మెడికల్ డేటాకు భద్రత కల్పించాలి

- సిఎం జగన్‌కు వి శ్రీనివాసరావు లేఖ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపెయిన్ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఇంటింటికీ తిరిగి ప్రజల ఆరోగ్య వివరాలు సేకరిస్తున్నారని, ఈ డేటాకు ఎంతో ప్రాధాన్యత ఉందని, మెడికల్ డేటాకు భద్రత కల్పించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి లేఖ రాశారు. సమాచారం ఆధారంగా ప్రజల ఆరోగ్య సంరక్షణకు ప్రభుత్వం అవసరమైన మందులు సరఫరా చేయడంతోపాటు, వైద్యులు, సిబ్బందిని సమకూర్చాలని లేఖలో పేర్కొన్నారు. ప్రభుత్వ వైద్యశాలల్ని ఆధునీకరించి అన్ని సౌకర్యాలు ఉచితంగా కల్పించాలని, లేనిపక్షంలో ఈ కార్యక్రమమంతా ప్రచార ఆర్భాటంగా మిగిలిపోతుందని అన్నారు. ప్రజల నుంచి సేకరించిన డేటాకు ఎంతో ప్రాధాన్యత ఉందని, ఇప్పటి వరకు వివిధ రూపాల్లో ప్రభుత్వం సేకరించిన డేటా ప్రైవేటు వ్యక్తులు, కంపెనీల చేతికి పోయిన విషయం బహిరంగ రహస్యమేనని తెలిపారు. పౌరుల ప్రైవసీ దెబ్బతినడమే కాకుండా డేటాను అమ్ముకుని కంపెనీలు కూడా లాభపడుతున్నాయని లేఖలో ప్రస్తావించారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ప్రజల ఆరోగ్యడేటాకు పూర్తి భద్రత కల్పించాలని, ఈ సమాచారాన్ని కేంద్రప్రభుత్వ పథకమైన ఆరోగ్యసేతుకు అనుసంధానం చేస్తున్నారని, అది అక్కడ ప్రైవేటు ఇన్సూరెన్స్ ఫార్మా కంపెనీలకు చేరే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. కేంద్రం నుంచి డేటా భద్రతకు హామీ లేకుండా ఈ సమాచారాన్ని అనుసంధానం చేయకూడదని, రాష్ట్రంలో కూడా ఈ సమాచారం బయట వ్యక్తులకు, ప్రైవేటు కంపెనీలకు చేరకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, అందుకోసం డేటా భద్రతా చట్టాన్ని తీసుకురావాలని కోరుతున్నట్లు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు సిఎంకు రాసిన లేఖలో పేర్కొన్నారు.

ఆర్‌టిసి డిపోల ఎదుట 3న నిరసనలు : ఎస్‌డబ్ల్యుఎఫ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఎపిఎస్ ఆర్‌టిసి ఉద్యోగుల సమస్యల పరిష్కారం, ఆర్‌టిసి బలోపేతం కోసం ఈనెల 3న అన్ని డిపోల ముందు నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని ఎపిపిటిడి స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ పిలుపునిచ్చింది. ఈ మేరకు ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఎస్‌కె జిలానిబాషా, అధ్యక్షులు సిహెచ్ సుందరయ్య, ప్రధాన కార్యదర్శి అయ్యపరెడ్డి ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆర్‌టిసి కార్మికులపై పని భారం, పని ఒత్తిడి తగ్గించాలని కోరారు. అందుకు అనుగుణంగా కొత్త బస్సులు కొనుగోలు చేసి కొత్త రిక్రూట్‌మెంట్‌ను చేపట్టాలని పేర్కొన్నారు. విద్యుత్ బస్సుల కొనుగోలుకు కేంద్రప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ నేరుగా ఆర్‌టిసిలకే ఇచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఉద్యోగులందరికీ ప్రభుత్వ ఉద్యోగుల ఓల్డ్ పెన్షన్ స్కీమ్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులకు, కార్మికులకు రావలసిన డిఎ, లీవ్‌ఎన్ క్యాష్‌మెంట్‌లను తక్షణం విడుదల చేయాలన్నారు.

చంద్రబాబు అరెస్టుపై వైసిపి సర్వే!

- సానుభూతి పవనాలపై ఆరా?
- ప్రయివేటు ఏజెన్సీకి బాధ్యతలు
- ఎంపి విజయసాయి పర్యవేక్షణ!

ప్రజాశక్తి- గుంటూరు జిల్లా ప్రతినిధి

రాష్ట్రంలో రాజకీయ పరిస్థితులపై అంశాల వారీగా సర్వేలు చేయించడంపై వైసిపి అధిష్టానం దృష్టి సారించింది. ఇప్పటి వరకు ప్రభుత్వపరంగా రాష్ట్ర పోలీసు నిఘా విభాగం, పార్టీపరంగా 'ఐ'ప్యాక్ బృందాలు సర్వేలు చేసి ఎప్పటికప్పుడు ప్రభుత్వ పెద్దలకు నివేదికలు ఇస్తున్నాయి. తాజాగా థర్డ్ పార్టీ బృందాలతో సర్వే చేయించి వివిధ అంశాలపై లోతుగా అధ్యయనం చేయాలని నిర్ణయించారు. గత నెల 9న నంద్యాలలో టిడిపి అధినేత చంద్రబాబునాయుడు అరెస్టు, అనంతర పరిణామాలపై నియోజకవర్గాల వారీగా సర్వే చేయిస్తున్నారు. ప్రధానంగా చంద్రబాబు అరెస్టు తరువాత ప్రజల్లో సానుభూతి ఉందా? అనే అంశంపై దృష్టి సారించారు. ఈ మేరకు ఏడు ప్రశ్నలతో ప్రజల నుంచి అభిప్రాయాలు సేకరిస్తున్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్ వ్యవహారంలో చంద్రబాబు అవినీతి చేసినట్టు భావిస్తున్నారా? ఆయన అరెస్టు సబబేనా? ప్రభుత్వం తొందరపడిందని అనుకుంటున్నారా? ఎన్నికలకు ముందు అరెస్టు చేస్తే ప్రజల్లో టిడిపికి సానుభూతి వస్తుందని భావిస్తున్నారా? సిఎం జగన్ చేసిన నిర్ణయం సరైనదేనా? వివిధ కుంభకోణాల్లో లోకేష్ పాత్ర? వైసిపి పాలనపై మీ అభిప్రాయం ఇలా... పలు ప్రశ్నలతో ఒక ప్రయివేటు సంస్థ ద్వారా సర్వే చేపట్టినట్టు తెలిసింది. ఇందుకు వైసిపికి సానుభూతిపరులుగా ఉన్న వారు కాకుండా గ్రామాలు, పట్టణాల్లో తటస్తులుగా ఉన్న వారిని ఎక్కువగా ఎంపిక చేసుకోవాలని సర్వే నిర్వాహకులకు వైసిపి నాయకత్వం సూచించింది. ఇందుకోసం ఆయా పట్టణాలు, మండలాల్లో స్థానికంగా తెలిసిన వారిని సర్వే బృందంలో సభ్యులుగా నియమించుకుంటున్నారు. మూడు అసెంబ్లీ నియోజకవర్గాలకు ఒక బృందం సర్వేలో పాల్గొంటోంది. సర్వేలో వివిధ తరగతుల ప్రజలను భాగస్వామ్యం చేసి వారి అభిప్రాయాలు రాబట్టాలని నిర్ణయించారు. ప్రధానంగా ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీలతోపాటు ఇతర సామాజిక తరగతుల్లోని తటస్తులకు ప్రాధాన్యత ఇవ్వాలని నిర్దేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా 13 ఉమ్మడి జిల్లాల్లో సర్వే కొనసాగుతోంది. ఒక్కో నియోజకవర్గం నుంచి నమూనాగా 300 మందిని ఎంపిక చేసుకోవాలని, ఇందులో ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీలు 50 శాతం, ఇతరులు మరో 50 శాతం ఉండేలా చూస్తున్నారు. ఈ సర్వే అత్యంత రహస్యంగా సాగుతోంది. ఈ సర్వే బాధ్యతలన్నీ రాజ్యసభ సభ్యులు వి.విజయసాయిరెడ్డి పర్యవేక్షిస్తున్నట్టు తెలిసింది.

బ్లూ ఎకానమీతో మత్స్యకారుల జీవితాలు ఛిద్రం

- ఎపి మత్స్య కార్మిక సంఘం

ప్రజాశక్తి - కాకినాడ



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాస్

బ్లూ ఎకానమీ అమలైతే మత్స్య సంపదపై ఆధారపడి జీవిస్తున్న మత్స్యకారులు, మత్స్యకార్మికులు జీవితాలు ఛిద్రం అవుతాయని మత్స్యకారులు, మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొల్లాటి శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ మత్స్యకారులు, మత్స్యకార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సమావేశం కాకినాడ యుటిఎఫ్ భవన్‌లో ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా నవంబర్‌లో కాకినాడలో జరిగే జాతీయ సమావేశాల ఏర్పాట్లను సమీక్షించారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడారు. విదేశీ బహుళ జాతి కంపెనీలతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మిలాఖత్ అయి సముద్రతీరాన్ని ముక్కలుగా చేసి 100 మీటర్ల లోతులో ఉన్న ఇల్మానైట్, మోనోసైట్, గార్నెట్ సహా 138 మిలియన్ రకాల ఖనిజ లోహాలు, సున్నపు రాయి, పగడపు దిబ్బలను వెలికి తీయనున్నాయన్నారు. ఇదే జరిగితే మత్స్యసంపద నాశనమవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుందని తెలిపారు. సంఘం రాష్ట్ర అధ్యక్షులు చంద్రశేఖర్ మాట్లాడుతూ.. మన రాష్ట్రంలో కొత్త మోటరైజ్‌డ్ బోట్లకు రిజిస్ట్రేషన్ చేయడం లేదన్నారు. సముద్రంపై చేపల వేటకు వెళ్లే ప్రతి ఒక్కరికీ వేట నేషధ కాలంలో భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. పోర్టులు, ఫిషింగ్ జెట్టీల పేరుతో మత్స్యకార గ్రామాలను రాష్ట్ర ప్రభుత్వం ఖాళీ చేయిస్తోందని, అందుకు తగ్గ ప్రత్యామ్నాయం చూపించడం లేదన్నారు. సంఘం జాతీయ కమిటీ సభ్యులు సిహెచ్.రమణి మాట్లాడుతూ.. మత్స్యకార సొసైటీలకు రుణాలు, ఐస్ బాక్సులు, మోటార్ సైకిల్ రుణాలను ప్రభుత్వం నిలిపేసిందని, వెంటనే వీటిని మంజూరు చేయాలని కోరారు. మత్స్యకారుల సమస్యలపై ఇప్పటికైనా ప్రభుత్వం స్పష్టమైన హామీలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పిఎం విశ్వకర్మ యోజన పథకం కింద 18 రకాల వృత్తుల వారికి రూ.మూడు లక్షలు ఇస్తామని కేంద్రం ప్రకటించిందన్నారు. దరఖాస్తు చేసుకునేందుకు ఏర్పాటు చేసిన వెబ్‌సైట్‌ను కొద్ది రోజుల్లోనే క్లోజ్ చేశారని తెలిపారు. పూర్తి సబ్సిడీతో ప్రతి కుటుంబానికీ రూ. మూడు లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రజా వ్యతిరేక విధానాలపై చర్చించి మత్స్యకారుల జీవన ప్రమాణాలకు అనుగుణంగా నిర్ణయాలు చేయడానికి జాతీయ సమావేశాల్లో చర్చించి కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు.

చంద్రబాబు స్కామ్‌లపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలి

- మాజీ మంత్రి పేర్ని నాని

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో చంద్రబాబునాయుడు చేసిన అక్రమాలకు, స్కామ్‌లను సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని మాజీ మంత్రి పేర్ని నాని అన్నారు. సమగ్ర విచారణ జరిపితే జీవితాంతం జైలులో వుంటాడని అన్నారు. ఆదివారం తాడేపల్లిలోని వైసిపి కేంద్రకార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. కాపులకు రిజర్వేషన్లు ఇస్తామని మోసం చేసిన చంద్రబాబు ముద్రగడ పద్మనాభం నిరసనకు దిగితే వేధించారని అన్నారు. చంద్రబాబు జైలుకెళ్తే టిడిపి నాయకులు ఎవరూ బాధపడటం లేదని, నిరసన కార్యక్రమాలను కేవలం రాజకీయ కార్యక్రమాలుగా మాత్రమే చేస్తున్నారని అన్నారు. లంచాలు తిని కంచాలు మోగించడం విడ్డూరంగా వుందని చెప్పారు. కోటిమంది కేడర్ ఉందని చెప్పుకునే తెలుగుదేశంకు మద్దతు ఎక్కడుందని ప్రశ్నించారు. అక్రమ కేసులయితే చంద్రబాబుకు కోర్టులో అనుకూల తీర్పులు ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. స్కిల్ డెవలప్‌మెంట్‌తోపాటు అమరావతి స్కాం, ఇన్నర్ రింగ్ రోడ్ స్కాంలో కూడా భారీగా వెనకేసుకున్నారని అన్నారు. చంద్రబాబు జైల్లో ఉంటే లోకేష్ ఢిల్లీ వెళ్లిపోయారని తెలిపారు. టిడిపి కార్యకర్తలు కేసులు పెట్టించుకోవాలని లోకేష్ పిలుపునిచ్చారని, చంద్రబాబుపై కేసులు ఉంటే లోకేష్ ఢిల్లీలో లాయర్ల చుట్టూ తిరుగుతున్నారని అన్నారు. లోకేష్‌కు దమ్ముంటే చంద్రబాబు అక్రమాస్తుల మీద విచారణకు సిద్ధమవ్వాలని చెప్పారు.

ఎప్పటికో... విశాఖ మెట్రో?

- 60 శాతం పిపిపిలోనే
- త్వరితగతిన మెట్రో పనులంటూ రాష్ట్ర ప్రభుత్వం తాజా హడావుడి

ప్రజాశక్తి- గ్రేటర్ విశాఖ బ్యూరో

రాష్ట్రంలోని అతిపెద్ద నగరమైన విశాఖలో మెట్రో పనులంటూ తాజాగా హడావుడి మొదలైంది. మెట్రో రైలు ప్రాజెక్టును ఇక్కడ వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి ఇటీవల విశాఖకు వచ్చిన సందర్భంలో అధికారులకు ఆదేశాలిచ్చారు. అత్యంత త్వరలోనే నిర్మాణం ప్రారంభమవుతుందంటూ చెప్పారు. వాస్తవానికి ఈ ప్రాజెక్టు రాష్ట్ర విభజన హామీల్లో ఉంది. కానీ, ఇంతవరకూ కేంద్రం కిమ్మనలేదు. 2014 నుంచి సాంకేతిక పనులకు ఒక్కరూపాయినీ మోడీ సర్కారు విదల్చలేదు. రాష్ట్ర ప్రభుత్వం తన వాటానూ ఇవ్వలేదు. నాలుగు కారిడార్లుగా 76.9 కిలోమీటర్లలో రూ.14,309 కోట్ల వ్యయంతో విశాఖ మెట్రో నిర్మాణం జరగాల్సి ఉంది. మొత్తం ఈ వ్యయంలో 20 శాతం రాష్ట్ర ప్రభుత్వం, 20 శాతం కేంద్రం భరించాల్సి ఉంది. మిగిలిన 60 శాతం నిధులను పిపిపిలో సమకూర్చుకోవాలన్నది డిపిఆర్‌లో పేర్కొన్నారు.

మళ్లీ మెట్రో కదలిక దేనికి?

2024 ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో 2023 దసరా పండగ నాటికి విశాఖకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి క్యాంపు ఆఫీసు రానున్నదన్న ప్రచారం నేపథ్యంలో ప్రభుత్వం తాజాగా హడావుడి ప్రారంభించింది. ఈ మెట్రోలో ప్రధాన మెలిక చూస్తే కేంద్రమే సింహభాగం మొత్తం నిధుల్లో ఇవ్వాల్సి ఉండగా పిపిపి మోడ్‌లోకి దించేసింది. దీంతో, ప్రయివేట్ ఆపరేటర్లు ఆసక్తి చూపడం లేదని సమాచారం. డిపిఆర్‌ను టిడిపి హయాంలో పంపగా దాన్ని కేంద్రం తిరస్కరించింది. వైసిపి మరో డిపిఆర్‌ను తయారు చేసి కేంద్ర కేబినెట్ ఆమోదానికి పంపాల్సి ఉన్నా, ఇంతవరకూ ఆ పని జరగలేదు.

అసలేం జరిగింది?

వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత 2020 అక్టోబర్ దసరా రోజున విశాఖలో ఎపి మెట్రో డవలప్‌మెంట్ కార్పొరేషన్ కార్యాలయాన్ని ప్రారంభించారు. 2024 నాటికే సగానికిపైగా ప్రాజెక్టు పూర్తవుతుందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ నాడు భరోసా ఇచ్చారు. కనీసం 6 నుంచి 7 ఏళ్లు పట్టే మెట్రోకు నేటికీ అతీగతీ లేకుండా పోయింది. అంతకు ముందు టిడిపి హయాంలో 2014లో తయారు చేసిన డిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టు (డిపిఆర్) ప్రయివేట్ ఆపరేటర్ ఎవ్వరూ ముందుకు రాక తిరస్కరించబడింది.

కేంద్ర, రాష్ట్ర జాయింట్ వెంచర్ : యుజెఎంరావు

ఎపి రైల్ మెట్రో కార్పొరేషన్ (ఎపిఎంఆర్‌సి) విశాఖ మేనేజింగ్ డైరెక్టర్ యుజెఎం.రావు మాట్లాడుతూ ఇది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల జాయింట్ వెంచర్ అని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఈ మెట్రో డిజైన్‌ను అర్బన్ మాస్ ట్రాన్సిస్ట్ కంపెనీ (యుఎంటిసి) తయారు చేసి పంపిందని, దీన్ని కేంద్ర ప్రభుత్వ ఆమోదం కోసం రాష్ట్ర ప్రభుత్వం పంపించాల్సి ఉందని తెలిపారు.

మెట్రో ప్రాజెక్టు ఇలా..

విశాఖలో మెట్రో నాలుగు కారిడార్లుగా విభజించబడింది. అవి వైజాగ్ స్టీల్‌ప్లాంట్ - కొమ్మాది, గురుద్వారా - పాత పోస్టాఫీసు, తాటిచెట్లపాలెం - చినవాల్తేరు, కొమ్మాది - భోగాపురం లైన్లు. మెట్రో డిపిఆర్‌లో ఈ విషయాన్నే పేర్కొన్నారు. లైట్ మెట్రో, మోడ్రన్ ట్రామ్‌ల పేర మరో డిపిఆర్ కూడా విశాఖలో ఉంది.

దుర్గగుడి యాత్రికులపై రౌడీయిజం

- దుర్గమ్మ దర్శనార్థం లిఫ్టులో వెళ్తున్న వారిని అడ్డుకుంటున్న సిబ్బంది

ప్రజాశక్తి-వన్‌టౌన్ (విజయవాడ)

దుర్గగుడిలోని మహామండపం లిఫ్టుల వద్ద ఆదివారం వివాదం చెలరేగింది. దుర్గమ్మ దర్శనార్థం లిఫ్టుల ద్వారా వెళ్తున్న వృద్ధులను ఆలయ సిబ్బంది అడ్డుకోవడంతో యాత్రికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. లిఫ్టు వద్ద ఉండే సెక్యూరిటీ గార్డులతో వాగ్వాదానికి దిగారు. వృద్ధులు రూ.500ల టికెట్లు కొనుగోలు చేసిన వారిని లిఫ్టుల ద్వారా పంపకపోతే ఎలా అని మండిపడ్డారు. విఐపిలు వచ్చినప్పుడల్లా సామాన్య యాత్రికులను, వృద్ధులను ఇబ్బందులకు గురి చేయడం సరికాదన్నారు. దుర్గగుడి అధికారులు పరిస్థితిని చక్కదిద్ది సమస్యను పరిష్కరించాలని కోరారు. గతంలోనూ వృద్ధుల పట్ల దుర్గగుడి సిబ్బంది అనుచితంగా ప్రవర్తించారు. ఈ నెల 29వ తేదీ పౌర్ణమి కావడంతో అమ్మవారిని దర్శించుకునేందుకు వృద్ధులు నాలుగో నెంబర్ లిఫ్టులో ఎక్కారు. ఆలయ ఛైర్మన్ చెప్పారని కొందరు లిఫ్టులో ఉన్న వారిని బయటకు పంపించి, ఛైర్మన్ అనుయాయులను లిఫ్టులో ఎక్కించారు. అధికారుల తీరుతో యాత్రికులు అసహనం వ్యక్తం చేశారు. లిఫ్టులో ఎక్కిన వారిని కాదని, దుర్గగుడి అధికారులు చెప్పిన వారిని ఎక్కించడం దారుణమన్నారు.

అక్షరం

ప్రజాశక్తి

www.prajasakti.com

facebook/prajasakti, twitter/prajasakti

4 | విజయవాడ
సోమవారం 2 అక్టోబర్ 2023



1600	224	ప్ర మెరక	2-212	104	బాగుల ఆదిలక్ష్మీ భర్త ఆనంద్ రావు	సిమెంట్ రేకుల ఇళ్ళు	లేదు	ఖాళీ	దారి	ఖాళీ స్థలం	కాపారపు నరసమ్మ	సిమెంట్ రేకుల బాత్ రూమ్ సిమెంట్ రేకుల షేడ్ -2	చింత 1 జామ 1

మిగతా 22 లో...

21 తరువాయి...

1601	224	ప్ర మెరక	2-235	105	ముత్యాల శ్రీనివాస రావు తండ్రి వెంకటేశ్వర్లు	తాటాకుల ఇల్లు	లేదు	ఖాళీ	దారి	ముత్యాల అరుణ కుమారి	దారి	సిమెంట్ రేకుల బాత్ రూమ్ సిమెంట్ రేకుల షెడ్ పశువుల సిమెంట్ రేకుల షెడ్	
1602	224	ప్ర మెరక	2-235	106	ముత్యాల లక్ష్మీ భర్త శ్రీనివాస రావు	సిమెంట్ రేకుల ఇళ్ళు	లేదు	ముత్యాల శ్రీనివాస్ రావు	దారి	ముత్యాల అరుణ కుమారి	దారి	....	వేప 1 తాడి 2 చింత 2 కుంకుడు 1 కానుగ 1 జామ 2 మామిడి 1 నిమ్మ 2
1603	224	ప్ర మెరక	2-127	107	ముత్యాల సత్యవతి తండ్రి వెంకటేశ్వర్లు	సిమెంట్ రేకుల ఇల్లు	లేదు	ఖాళీ	ముత్యాల శ్రీనివాస రావు	కోట్ల సత్యానారాయణ	బాగుల ఆదిలక్ష్మి	సిమెంట్ రేకుల బాత్ రూమ్	జామ 2 నిమ్మ 1
1604	229	ప్ర మెరక	2-235	108	ముత్యాల అరుణ భర్త నరశింహరావు	సిమెంట్ రేకుల ఇళ్ళు	ప్రహారి	కోట్ల సత్యనారయణ	దారి	దారి	ముత్యాల శ్రీనివాస రావు	సిమెంట్ రేకుల బాత్ రూమ్ సిమెంట్ రేకుల షెడ్ , గోడ్లపాక	వేప 1 నిమ్మ 2 రేగు 1
1605	229	ప్ర మెరక	2-239	109	కోట్ల సత్యనారయణ తండ్రి రామదాసు	సిమెంట్ రేకుల ఇళ్ళు	లేదు	స్కూల్	ముత్యాల అరుణ	దారి	ముత్యాల సత్యవతి	సిమెంట్ రేకుల బాత్ రూమ్ సిమెంట్ రేకుల షెడ్	రేగు 1
1606	229	ప్ర మెరక	2-239/1	110	కోట్ల లక్ష్మణరావు తండ్రి రామదాసు	సిమెంట్ రేకుల ఇళ్ళు	లేదు	స్కూల్	ముత్యాల అరుణ	దారి	కోట్ల సత్యనారాయణ	సిమెంట్ రేకుల బాత్ రూమ్ సిమెంట్ రేకుల షెడ్	జామ 1
1607	229	ప్ర మెరక	2-237	111	కోట్ల రమణ భర్త రామదాసు	తాటాకుల ఇల్లు	లేదు	స్కూల్	అందెల వెంకమ్మ	ఖాళీ స్థలం	దారి	....	వేప 1
1608	229	ప్ర మెరక	2-240	112	అందెల వెంకమ్మ భర్త రాంబాబు	ఇనుప రేకుల ఇల్లు	లేదు	కోట్ల రమణ	ముత్యాల నరసింహ రావు	ఖాళీ స్థలం	దారి	సిమెంట్ రేకుల బాత్ రూమ్ సిమెంట్ రేకుల హాలు	తాటి 1 జామ 3 నిమ్మ 1 మామిడి 1
1609	229	ప్ర మెరక	....	113	యమ్ పిపి స్కూల్	ఆర్ సిసి ఇల్లు	లేదు						
1610	229	ప్ర మెరక	2-243	114	ముత్యాల నరశింహారావు తండ్రి నరసయ్య	సిమెంట్ రేకుల ఇళ్ళు	లేదు	అందెల వెంకమ్మ	రోడ్	ముంజపు గంగ రాజు	దారి	సిమెంట్ రేకుల బాత్ రూమ్	జామ 3
1611	229	ప్ర మెరక	...	115	ముత్యాల పోసిబాబు తండ్రి నరశింహరావు	సిమెంట్ రేకుల ఇల్లు	లేదు	ముత్యాల నరశింహా రావు	రోడ్	ముంజపు గంగ రాజు	దారి	సిమెంట్ రేకుల బాత్ రూమ్	
1612	229	ప్ర మెరక	2-246	116	ముంజపు పోసిబాబు తండ్రి గంగరాజు	సిమెంట్ రేకుల ఇళ్ళు	ఒక వెపు	ముత్యాపు గంగరాజు	రోడ్	ఖండవల్లి నూక రాజు	ముత్యాల నరసింహ రావు	సిమెంట్ రేకుల బాత్ రూమ్ **సిమెంట్ రేకుల పందిరి**	మామిడి 1
1613	229	ప్ర మెరక	2-246	117	ముంజపు గంగరాజు తండ్రి వెంకటేశ్వర్లు	సిమెంట్ రేకుల ఇళ్ళు	లేదు	గూటల వెంకన్న	ముంజకపు పోసిబాబు	కండవల్లి నూక రాజు	ముత్యాల నరసింహ రావు	సిమెంట్ రేకుల బాత్ రూమ్, గోడ్లపాక	తాటి 2
1614	229	ప్ర మెరక	2-245	118	గూటల వెంకన్న తండ్రి నరశింహులు	సిమెంట్ రేకుల ఇళ్ళు	లేదు	ఖాళీ	ముంజపు గంగ రాజు	దారి	అందెల వెంకమ్మ	సిమెంట్ రేకుల బాత్ రూమ్ సిమెంట్ రేకుల షెడ్	జామ 1 మామిడి 1
1615	229	ప్ర మెరక	2-248	119	కండవల్లి లక్ష్మీ కుమారి	సిమెంట్ రేకుల ఇళ్ళు	లేదు	కండవల్లి నూకరాజు	రోడ్	ముత్యాల నాగేశ్వర రావు	ముంజకపు పోసిబాబు	....	
1616	230	ప్ర మెరక	2-248	120	కండవల్లి నూకరాజు తండ్రి భూలోక రావు	సిమెంట్ రేకుల ఇళ్ళు	లేదు	ఖాళీ	కండవల్లి లక్ష్మి కుమారి	ముంజపు గంగ రాజు	దారి	సిమెంట్ రేకుల బాత్ రూమ్ సిమెంట్ రేకుల షెడ్? గోడ్లపాక	మామిడి 2 జామ 3 ఉసిరి 1
1617	230	ప్ర మెరక	2-250	121	ముత్యాల నాగేశ్వర రావు తండ్రి వెంకటయ్య	సిమెంట్ రేకుల ఇళ్ళు	లేదు	ముత్యాల రమేష్	రోడ్	దారి	కండవల్లి నూక రాజు	సిమెంట్ రేకుల బాత్ రూమ్ సిమెంట్ రేకుల షెడ్	జామ 1
1618	230	ప్ర మెరక	2-250A	122	ముత్యాల రమేష్ తండ్రి నాగేశ్వర రావు	సిమెంట్ రేకుల ఇళ్ళు	లేదు	ముత్యాల శేఖర్	ముత్యాల నాగేశ్వర రావు	దారి	కండవల్లి నూక రాజు	సిమెంట్ రేకుల బాత్ రూమ్ సిమెంట్ రేకుల షెడ్	తాటి 1
1619	230	ప్ర మెరక	2-250	123	ముత్యాల శేఖర్ తండ్రి నాగేశ్వర రావు	సిమెంట్ రేకుల ఇళ్ళు	లేదు	ఖాళీ	ముత్యాల రమేష్	దారి	కండవల్లి లక్ష్మి కుమారి		
1620	230	ప్ర మెరక	2-251	124	ముత్యాల సుబ్రమణ్యం తండ్రి రమణయ్య	సిమెంట్ రేకుల ఇళ్ళు	లేదు	ఖాళీ	రోడ్	బాగుల ఆత్మరావు	ముత్యాల రమేష్	సిమెంట్ రేకుల బాత్ రూమ్ సిమెంట్ రేకుల షెడ్	తాటి 2 జామ 1
1621	230	ప్ర మెరక	2-379	125	బాగుల సూరిబాబు తండ్రి ఆత్మరావు	సిమెంట్ రేకుల ఇళ్ళు	లేదు	ఖాళీ	రోడ్	బొర్ర రాజేష్ కుమారి	ముత్యాల సుబ్రమణ్యం	సిమెంట్ రేకుల బాత్ రూమ్ సిమెంట్ రేకుల షెడ్ , బోర్	
1622	230	ప్ర మెరక	2-197	126	బోర్ర రాజేష్ కుమార్ తండ్రి త్రినాథ్	ఇనుప రేకుల ఇల్లు	నాలుగు వెపుల	బోర్ర కృష్ణ	రోడ్	దారి	బాగుల సూరిబాబు	ఆర్.సి.సిబాత్ రూమ్, సిమెంట్ రేకుల బాత్ రూమ్, బోరు	
1623	230	ప్ర మెరక	...	127	బోర్ర వెంకట కృష్ణ ప్రసాద్ తండ్రి త్రినాథ్	ఇనుప రేకుల ఇల్లు	లేదు	ఖాళీ	బొర్ర రాజేష్	దారి	బాగుల సూరిబాబు	సి మెంట్ రేకుల షెడ్–2 గోడ్లపాక–2	
1624	230	ప్ర మెరక	2-210	128	బోర్ర **రామకృష్ణ** తండ్రి **రామారావు**	సిమెంట్ రేకుల ఇళ్ళు	లేదు	ఖాళీ	దారి	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	సిమెంట్ రేకుల బాత్ రూమ్, కిచెన్ షెడ్ సిమెంట్ రేకుల షెడ్	
1625	230	ప్ర మెరక	2-180	129	బాగుల నాగరాజు తండ్రి శివరావు	సిమెంట్ రేకుల ఇల్లు	లేదు	ఖాళీ	రోడ్	కోట్ల అప్పాజీ	దారి	సిమెంట్ రేకుల బాత్ రూమ్ సిమెంట్ రేకుల షెడ్ –2	జామ 1
1626	230	ప్ర మెరక	2-193	130	కోట్ల అప్పజి తండ్రి భరత మూర్తి	సిమెంట్ రేకుల ఇళ్ళు	నాలుగు వెపుల	ఖాళీ	రోడ్	ముత్యాల సూరిబాబు	బాగుల నాగ రాజు	సిమెంట్ రేకుల బాత్ రూమ్ సిమెంట్ రేకుల షెడ్ –2, గోడ్లపాక, బోరు.	
1627	230	ప్ర మెరక	2-211	131	బోర్ర సూరిబాబు తండ్రి రామరావు	సిమెంట్ రేకుల ఇళ్ళు	లేదు	ఖాళీ	రోడ్	ముత్యాల ముత్యం	కోట్ల అప్పాజీ	సిమెంట్ రేకుల బాత్ రూమ్ సిమెంట్ రేకుల షెడ్ –2, బోరు.	జామ 2
1628	230	ప్ర మెరక	2-203	132	ముత్యాల ముత్యం తండ్రి నరశింహులు	సిమెంట్ రేకుల ఇళ్ళు	లేదు	దారి	రోడ్	ముంజపు కృష్ణ ప్రసాద్	బొర్ర సూరిబాబు	సిమెంట్ రేకుల బాత్ రూమ్ సిమెంట్ రేకుల షెడ్ –2, గోడ్లపాక–2,కిచెన్ పాక **సిమెంట్ రేకుల కిరానా షాప్**	జామ 4
1629	230	ప్ర మెరక	2-184/A	133	ముంజపు కృష్ణ ప్రసాద్ తండ్రి మోహన్ రావు	సిమెంట్ రేకుల	లేదు	దారి	రోడ్	కడుపు రాజు	ముత్యాల ముత్యం	సిమెంట్ రేకుల బాత్ రూమ్ సిమెంట్ రేకుల షెడ్ **బోర్, ఎలెక్ట్రిల్ షాప్**	జామ 5
1630	230	ప్ర మెరక	1-172	134	కడుపు రాజేంద్ర ఫణి కుమార్ తండ్రి భూషణం	సిమెంట్ రేకుల ఇళ్ళు	లేదు	దారి	రోడ్	పట్టి రమణ	ముంజపు కృష్ణ ప్రసాద్	సిమెంట్ రేకుల బాత్ రూమ్ సిమెంట్ రేకుల షెడ్	జామ 1
1631	55	గ్రామ కంఠం	2-203	135	పూనుగుపాటి స్వరూప భర్త వెంకట రమణ లేటు	సిమెంట్ రేకుల ఇళ్ళు	**2 వైపులా**	రోడ్	సుంకర సాయి రాం	ఖాళీ స్థలం	మేరి	సిమెంట్ రేకుల బాత్ రూమ్ ఇనుప రేకుల షెడ్	మామిడి 1 జామ 1
1632	55	గ్రామ కంఠం	2-25	136	ముత్యాల సావిత్రి భర్త కోటేశ్వర రావు	సిమెంట్ రేకుల ఇళ్ళు	ఉంది	రోడ్	దారి	దారి	ఖాళీ స్థలం	సిమెంట్ రేకుల బాత్ రూమ్, ఇనుప రేకుల షెడ్ , మోటర్–2 చేతిపంపు	తాడి 2 కానుగ 1
1633	55	గ్రామ కంఠం	2-250	137	పట్టి రమ్య భర్త వెంకట రమణ	సిమెంట్ రేకుల ఇళ్ళు	లేదు	దారి	రోడ్	దారి	కడుపు రాజు	సిమెంట్ రేకుల బాత్ రూమ్,సిమెంట్ రేకుల షాపు,రూమ్, హాలు	జామ 2
1634	55	గ్రామ కంఠం	1-396B	138	బోర్ర వాసుదేవ రావు తండ్రి కృష్ణ మూర్తి	సిమెంట్ రేకుల ఇళ్ళు	లేదు	దారి	దారి	దారి	ముత్యాల సత్యనారాయణ	బాత్ రూమ్–2 మోటర్–2 బోరు, నుయ్యి	
1635	55	గ్రామ కంఠం	1-186	139	ముత్యాల శ్రీదేవి భర్త చంద్ర రావు	సిమెంట్ రేకుల ఇళ్ళు	లేదు	ఖాళీ	ముత్యాల సత్యనారాయణ	దారి	ముత్యాల రమేష్		
1636	55	గ్రామ కంఠం	1-196	140	ముత్యాల సత్యనారయణ తండ్రి రాజరావు	సిమెంట్ రేకుల ఇళ్ళు	లేదు	దారి	దారి	బొర్ర వాసు	ముత్యాల శివ	సిమెంట్ రేకుల బాత్ రూమ్,గోడ్లపాక **వంట గది**	
1637	55	గ్రామ కంఠం	2-161	141	కోవ్విడి రాం సుందరి భర్త రమేష్ కుమార్	సిమెంట్ రేకుల ఇళ్ళు	ఉంది	ఖాళీ	దారి	ముత్యాల చంద్రం	ఖాళీ స్థలం	సిమెంట్ రేకుల బాత్ రూమ్	
1638	55	గ్రామ కంఠం	....	142	ముత్యాల శివరామకృష్ణ తండ్రి నరశింహరావు	సిమెంట్ రేకుల ఇళ్ళు	లేదు	దారి	దారి	ముత్యాల సత్యనారాయణ	ఖాళీ స్థలం	ఆర్.సి.సిబాత్ రూమ్, వాటర్ పంపు	
	55	గ్రామ కంఠం			ముత్యాల సాయి కుమార్ తండ్రి నరశింహరావు	సిమెంట్ రేకుల ఇళ్ళు	లేదు	దారి	దారి	ముత్యాల సత్యనారాయణ	ఖాళీ స్థలం		
1639	230		....	143	గుర్రల సీతమ్మ భర్త సత్యనారయణ	సిమెంట్ రేకుల ఇళ్ళు	లేదు	ఖాళీ	రోడ్	రాయల బజారి	దారి	సిమెంట్ రేకుల బాత్ రూమ్, సిమెంట్ రేకుల షెడ్ ,సిమెంట్ రేకుల రూములు–2	వేప 1 తాడి 1
1640	230		2-47	144	రాయల బజారి భర్త గోవర్ధన కృష్ణ	సిమెంట్ రేకుల ఇళ్ళు	లేదు	లక్ష్మీ	రోడ్	దారి		సిమెంట్ రేకుల బాత్ రూమ్	
1641	230		2-87	145	పోతుర్లంక లక్ష్మీ భర్త పోతురాజు	సిమెంట్ రేకుల ఇళ్ళు	లేదు	ఖాళీ	రాయల బజారి	దారి	ఖాళీ స్థలం	....	తాడి 1
1642	230		1-38.	146	రాయల శ్రీనివాస్ రావు తండ్రి అప్పారావు	సిమెంట్ రేకుల ఇళ్ళు	లేదు	ఖాళీ	కోసూరి సత్యవతి	రాయల హెమావతి	రాయల బజారి	....	
1643	230		2-258	147	కోసూరి సత్యవతి భర్త నాగ రత్నం	సిమెంట్ రేకుల ఇళ్ళు	**1 వైపు**	రాయల శ్రీనివాస్ రావు	రోడ్	రాయల హెమావతి	రాయల బజారి	సిమెంట్ రేకుల బాత్ రూమ్ సిమెంట్ రేకుల షెడ్, గోడ్లపాక, బోరు.	
1644	230		1-111	148	రాయల హెమవతి భర్త వెంకటేశ్వర్లు	**ఐరెన్** రేకుల ఇళ్ళు	లేదు	పోదిల మంగతామరు	రోడ్	దారి	కోసూరి సత్యవతి	సిమెంట్ రేకుల బాత్ రూమ్ సిమెంట్ రేకుల షెడ్, స్టోర్ రూమ్, **సిమెంట్ రేకుల వంట గది**	
1645	230		1-113	149	పోదిల నాగమణి భర్త నారయణ	సిమెంట్ రేకుల ఇళ్ళు	లేదు	పాయం శంకరావు	రాయల హెమావతి	దారి	ఖాళీ స్థలం	సిమెంట్ రేకుల బాత్ రూమ్	తాడి 1
1646	230		1-113/1	150	పోదిల మంగతాయరు భర్త నారయణ	సిమెంట్ రేకుల ఇళ్ళు	లేదు	పోదిలలి నాగమణి	రాయల హెమావతి	దారి	ఖాళీ స్థలం		
1647	230		2-271	151	పాయం శంకర రావు తండ్రి రాజయ్య	సిమెంట్ రేకుల ఇళ్ళు	లేదు	గోర్రె సీతమ్మ	పొదిలి	దారి	ఖాళీ స్థలం	సిమెంట్ రేకుల బాత్ రూమ్ సిమెంట్ రేకుల షెడ్ , కిచెన్	వేప 1
1648	230		2-271/1	152	పాయం అలేఖ్య తండ్రి శంకర రావు	సిమెంట్ రేకుల ఇళ్ళు	లేదు	గోరి సీతయ్య	పాయం శంకర రావు	దారి	ఖాళీ స్థలం		
1649	230		2-25/2	153	తోట శ్రీనివాసు తండ్రి నాగేశ్వర రావు	సిమెంట్ రేకుల ఇళ్ళు	లేదు	ఖాళీ	గుర్రాల సీతమ్మ	పాయం అలేక్య	దారి		
1650	230		2-689	154	బోర్ర జ్యోతి స్వరూప భర్త వెంకట రామ మునేశ్వర రావు	సిమెంట్ రేకుల ఇళ్ళు	**3 వైపులా**	ఖాళీ	రోడ్	బొర్ర కృష్ణ కుమారి	దారి	సిమెంట్ రేకుల బాత్ రూమ్ **ఆర్ సి సి బాత్రూం సిమెంట్ రేకుల షెడ్**	తాడి 1
1651	230		2-106	155	బోర్ర కృష్ణ కుమారి భర్త వెంకట రమణ	ఆర్ సిసి ఇల్లు	రెండు వెపుల	ముత్యాల మాధవి	రోడ్	దారి	ఖాళీ స్థలం	సిమెంట్ రేకుల బాత్ రూమ్ సిమెంట్ రేకుల షెడ్	
1652	230		1-1369	156	ముత్యాల మాదవి భర్త గోపాల రావు	ఆర్ సిసి ఇల్లు	లేదు	ఖాళీ	బొర్ర కృష్ణ కుమారి	దారి	ఖాళీ స్థలం	సిమెంట్ రేకుల బాత్ రూమ్ బోర్ ,నుయ్యి	
1653	230		2-277	157	బోర్ర కామేశ్వరి భర్త శ్రీహరి రావు	ఆర్ సిసి ఇల్లు	**1 వైపు**	ఖాళీ	రోడ్	గుడి	ముత్యాల మాధవి	సిమెంట్ రేకుల బాత్ రూమ్ సిమెంట్ రేకుల షెడ్	
1654	230		2-274	158	బోర్ర విజయ అప్పాజి బాబు తండ్రి శ్రీహరి రావు	సిమెంట్ రేకుల ఇళ్ళు	లేదు	ఖాళీ	బొర్ర కామేశ్వరి	గుడి	ముత్యాల మాధవి	**ఆర్ సి సి** బాత్ రూమ్,**బోర్ మోటార్** సిమెంట్ రేకుల బాత్ రూమ్ సిమెంట్ రేకుల షెడ్ , బోరు నుయ్యి.	రావి 1
1655	230		2-103	159	పోగుల పర్వత వర్ధిని భర్త లోకేశ్వర రావు	సిమెంట్ రేకుల ఇళ్ళు	నాలుగు వెపుల	ఖాళీ	రోడ్	దారి	బొర్ర అప్పాజి	కనక దుర్గమ్మ గుడి, సిమెంట్ రేకుల షెడ్ , బోరు నుయ్యి.	వేప 1
1656	230		2-332	160	ముత్యాల సత్యనారయణ తండ్రి రాములు	సిమెంట్ రేకుల ఇళ్ళు	నాలుగు వెపుల	బోర్ర ఫణి కుమార్	రోడ్	దారి	ఖాళీ స్థలం	సిమెంట్ రేకుల బాత్ రూమ్ సిమెంట్ రేకుల షెడ్ , తాటాకుల పందిరి. **స్వీట్ షాప్**	
1657	230		2-332/1	161	బోర్ర రాజేంద్ర ఫణి కుమార్ తండ్రి అంజన రావు	సిమెంట్ రేకుల ఇళ్ళు	నాలుగు వెపుల	ఖాళీ	ముత్యాల సత్యనారాయణ	దారి	ఖాళీ స్థలం	సిమెంట్ రేకుల బాత్ రూమ్ సిమెంట్ రేకుల షెడ్ , బోరు నుయ్యి.	
1658	230		1-297	162	ముత్యాల గౌతమి ప్రభాకర్ తండ్రి వరప్రసాద్		లేదు	ఖాళీ	రోడ్	ఖాళీ స్థలం	దారి	పోగకు బెరన్స్ 3, సిమెంట్ రేకుల షెడ్ ,	
1659	230		4-24	163	ముంజపు శివరావు తండ్రి రామన్న	సిమెంట్ రేకుల ఇళ్ళు	లేదు	ఖాళీ	రోడ్	నిమ్మని సత్యనారాయణ	ముత్యాల గౌతం	సిమెంట్ రేకుల బాత్ రూమ్ సిమెంట్ రేకుల షెడ్ .	వేప 1 తాడి 1
1660	230		2-523	164	నిమ్మాని సత్యనారయణ భర్త దాలయ్య	ఆర్సిసి ఇల్లు	లేదు	నిమ్మల లక్ష్మీ కాంతమ్మ	రోడ్	ఖాళీ స్థలం	ముంజపు శివరావు	సిమెంట్ రేకుల బాత్ రూమ్ సిమెంట్ రేకుల షెడ్,నుయ్యి.	
1661	230		1-935	165	**తూతిక** లక్ష్మీ **తండ్రి** బసవరాజు	ఆర్సిసి ఇల్లు	లేదు	ఖాళీ	నిమ్మని సత్యనారాయణ	దారి	ముంజపు శివరావు	సిమెంట్ రేకుల బాత్ రూమ్ నుయ్యి.	తాడి 2
1662	230		3-317	166	యడ్ల పెద బాబురావు తండ్రి రాములు	సిమెంట్ రేకుల ఇళ్ళు	లేదు	ఖాళీ	రోడ్	యడ్ల శ్రీరామ మూర్తి	దారి	సిమెంట్ రేకుల బాత్ రూమ్ సిమెంట్ రేకుల షెడ్	జామ 11, దానిమ్మ 3, నిమ్మ 2 , మామిడి 3
1663	55	గ్రామ కంఠం	2-206/A	167	రాయల సతీష్ కుమార్ తండ్రి రాజరావు	సిమెంట్ రేకుల ఇళ్ళు	లేదు	రాయల రాజరావు	ఖాళీ స్థలం	రాయల సుధాకర్	పొగుల జయమ్మ		నిమ్మ 1
1664	55	గ్రామ కంఠం	2-206	168	రాయల సుధాకర్ తండ్రి రాజరావు	సిమెంట్ రేకుల ఇళ్ళు	**ప్రహరి గోడ**	దారి	రాయల సతీష్ బాబు	బాగుల శివ	పొగుల జయమ్మ	**సిమెంట్ రేకుల షెడ్**	
1665	55	గ్రామ కంఠం	3-295	169	పోగుల జయమ్మ భర్త లోకేష్ రావు	సిమెంట్ రేకుల ఇళ్ళు	లేదు	ఖాళీ	ఖాళీ స్థలం	బాగుల మేరి కుమారి	రాయల రాజారావు	సిమెంట్ రేకుల బాత్ రూమ్	వేప 1
1666	55	గ్రామ కంఠం	2-226	170	బాగుల మేరి కుమారి భర్త శివ కేశవులు	ఇనుప రేకుల ఇల్లు	లేదు	ప్రగిళ్ళ ప్రసాద్	యనకనగిరి వెంకటరమణ	దారి	కాపారపు వరద రాజు	సిమెంట్ రేకుల బాత్ రూమ్, కిరణా షాపు **సిమెంట్ రేకుల షెడ్**	నిమ్మ 2 జామ1 సీతాఫలం1 తాడి 2
1667	55	గ్రామ కంఠం	2-219	171	ప్రగిళ్ళ ప్రసాద్ తండ్రి రామకృష్ణ	సిమెంట్ రేకుల ఇళ్ళు	లేదు	రోడ్	బాగుల మేరి	మేరి కమల	కాపారపు వరద రాజు	సిమెంట్ రేకుల బాత్ రూమ్	మామిడి1 ఉసిరి1 జామ 7 కొబ్బరి1 నిమ్మ 1 వేప 1
1668	55	గ్రామ కంఠం	2-117/1	172	**గుర్రాల** వీర వెంకట రామరావు తండ్రి సత్యనారయణ	ఐరెన్ రేకుల ఇళ్ళు	**2 వైపులా**	రోడ్	పొగుల జయమ్మ	పునుగుపాటి జయమ్మ	దారి	సిమెంట్ రేకుల బాత్ రూమ్ సిమెంట్ రేకుల షెడ్	వేప 1
1669	55	గ్రామ కంఠం	2-214	173	బాగుల రామరావు తండ్రి సుబ్బారావు	పేంకుల ఇల్లు	లేదు	వీరబోయిన శివ ప్రసాద్	ఖాళీ స్థలం	దారి	రాయల రాజారావు	సిమెంట్ రేకుల బాత్ రూమ్, చేతి పంపు	మామిడి 1, జామ1, నిమ్మ 1, సీతాఫలం1 కానుగ1
1670	55	గ్రామ కంఠం	2-841	174	బాగుల రవి శంకర్ రావు తండ్రి రామరావు	పేంకుల ఇల్లు	లేదు	వీరబోయిన శివ ప్రసాద్	ఖాళీ స్థలం	దారి	రాయల రాజారావు	**సిమెంట్ రేకుల బాత్రూం**	
1671	55	గ్రామ కంఠం	2-842	175	వీరబోయిన శివ ప్రసాద్ తండ్రి కృష్ణార్జున రావు	సిమెంట్ రేకుల ఇళ్ళు	లేదు	దారి	బాగుల రవి శంకర్	దారి	రాయల రాజారావు	సిమెంట్ రేకుల బాత్ రూమ్ **సిమెంట్ రేకుల షెడ్**	జామ 1, మామిడి 3 బొగడ 1
1672	55	గ్రామ కంఠం	2-842	176	వీరబోయిన నాగమణి **భర్త శివ ప్రసాద్**	**సిమెంట్ రేకుల** టైలర్ షాపు	లేదు	దారి	బాగుల రవి శంకర్	దారి	రాయల రాజారావు		
1673	55	గ్రామ కంఠం	3-127	177	సుంకర వెంకట రామ వర ప్రసాద్ తండ్రి రామరావు	పేంకుల ఇల్లు	**ప్రహరి గోడ**	పూనుగుపాటి స్వరూప	దారి	రోడ్	ఖాళీ స్థలం	ఆర్.సి.సిబాత్ రూమ్–2 చేతి పంపు, **బోరు బావి వంట షెడ్**	మామిడి 1 , జామ 1 నిమ్మ1
1674	55	గ్రామ కంఠం	2-62	178	రాయల రాజరావు తండ్రి నరశింహులు	సిమెంట్ రేకుల ఇళ్ళు	**ప్రహరి గోడ 1 వైపు**	దారి	రాయల సతీష్కుమార్	బాగుల రామారావు	పొగుల జయమ్మ	సిమెంట్ రేకుల బాత్ రూమ్,చేతి పంపు–2 **మోటార్ బోరు సిమెంట్ రేకుల షెడ్**	దానిమ్మ 2 సీతాఫలం 1 జామ 1 మామిడి 1 ఉసిరి 1
1675	55	గ్రామ కంఠం	1-295	179	మల్లడి భారతి భర్త జయరాం	తాటాకుల ఇల్లు	లేదు	రోడ్	దారి	కాపారపు ధర్మ రావు	దారి	సిమెంట్ రేకుల బాత్ రూమ్, కిచెన్ షెడ్	కానుగ 1
1676	55	గ్రామ కంఠం	2-330/1	180	కాపరపు సాయిరాం తండ్రి చిన **రమణయ్య**	సిమెంట్ రేకుల ఇళ్ళు	లేదు	రోడ్	కాపారపు పులి రాజు	కాపారపు పులి రాజు	మల్లాడి భారతి	సిమెంట్ రేకుల బాత్ రూమ్ **సిమెంట్ రేకుల వంట షెడ్**	వేప 1
1677	55	గ్రామ కంఠం	2-339	181	కాపరపు రాజేంద్ర ప్రసాద్ తండ్రి చిన రమణయ్య	సిమెంట్ రేకుల ఇళ్ళు	లేదు	రోడ్	కాపారపు పులి రాజు	దారి	కాపారపు సాయి రాం	సిమెంట్ రేకుల బాత్ రూమ్, సిమెంట్ రేకుల షెడ్	వేప 1
1678	55	గ్రామ కంఠం	2-309	182	కాపరపు చిన రమణయ్య తండ్రి చిన పుల్లయ్య	సిమెంట్ రేకుల ఇళ్ళు	నాలుగు వెపుల	రోడ్	కాపారపు పులి రాజు	దారి	కాపారపు రాజేంద్ర ప్రసాద్	సిమెంట్ రేకుల బాత్ రూమ్, వరి పాక, సిమెంట్ రేకుల షెడ్ , గోడ్లపాక , చేతి పంపు, బోరు నుయ్యి.	తాడి 1
1679	55	గ్రామ కంఠం	2-321	183	కాపరపు పులిరాజు తండ్రి చిన రమణయ్య	ఆర్సిసి ఇల్లు	మూడు వెపుల	దారి	దారి	కాపారపు సీత మహాలక్ష్మి	మల్లాడి భారతి	సిమెంట్ రేకుల బాత్ రూమ్, సిమెంట్ రేకుల షెడ్ , బోర్	వేప 1
1680	55	గ్రామ కంఠం	2-331/5	184	కాపరపు సీతమహలక్ష్మీ భర్త పులిరాజు	తాటాకుల ఇల్లు	లేదు	దారి	దారి	కాపారపు పులి రాజు	ఖాళీ స్థలం	సిమెంట్ రేకుల షెడ్	
1681	55	గ్రామ కంఠం	2-232	185	ముత్యాల **అంజన్** రావు తండ్రి **వీర** రాఘవులు	సిమెంట్ రేకుల ఇళ్ళు	మూడు వెపుల	రోడ్	ఖాళీ స్థలం	మీసాల బేబి లక్ష్మి	దారి	సిమెంట్ రేకుల బాత్ రూమ్, సిమెంట్ రేకుల షెడ్.	
1682	55	గ్రామ కంఠం	2-243	186	మీసల బేబి లక్ష్మీ భర్త సూర్యనారయణ	పేంకుల ఇల్లు	లేదు	రోడ్	కడుపు వెంకన్న	మీసాల రామారావు	ముత్యాల అంజన్ రావు	సిమెంట్ రేకుల బాత్ రూమ్, సిమెంట్ రేకుల షెడ్	
1683	55	గ్రామ కంఠం	2-1603	187	మీసల ధనుంజేయ రావు తండ్రి సూర్య నారయణ	పేంకుల ఇల్లు	లేదు	రోడ్	కడుపు వెంకన్న	ముత్యాల ప్రసాద్	మీసాల బేబి లక్ష్మి		
1684	55	గ్రామ కంఠం	1-102	188	ముత్యాలవర ప్రసాద్ తండ్రి వెంకటేశ్వర్లు	ఆర్సిసి ఇల్లు	నాలుగు వెపుల	రోడ్	కడుపు రాము	ముత్యాల గౌతం	మీసాల ధను	సిమెంట్ రేకుల బాత్ రూమ్, సిమెంట్ రేకుల షెడ్ పెంకుల ఇల్లు రూములు–3,సిమెంట్ రేకుల రూము–1.	
1685	55	గ్రామ కంఠం	1-297	189	ముత్యాల గౌతమ్ ప్రభాకర్ తండ్రి వర ప్రసాద్	సిమెంట్ రేకుల ఇళ్ళు	మూడు వెపుల	రోడ్	కడుపు వెంకట రమణ	దారి	ముత్యాల వర ప్రసాద్	సిమెంట్ రేకుల బాత్ రూమ్ సిమెంట్ రేకుల షెడ్ , బోర్ చేతి పంపు, వరిపాక	
1686	55	గ్రామ కంఠం	2-0345	190	ముత్యాల హారినాథ్ తండ్రి రాములు	సిమెంట్ రేకుల ఇళ్ళు	మూడు వెపుల	కంటి బుచ్చయ్య	ఖాళీ స్థలం	బత్తుల రాజు	దారి	సిమెంట్ రేకుల బాత్ రూమ్ సిమెంట్ రేకుల షెడ్ , బోర్ చేతి పంపు	
1687	55	గ్రామ కంఠం	2-338	191	కంటి బుచ్చయ్య తండ్రి లక్ష్మయ్య	పేంకుల ఇల్లు	లేదు	రోడ్	ముత్యాల హరినాథ్	రమేష్	దారి	సిమెంట్ రేకుల బాత్ రూమ్ సిమెంట్ రేకుల షెడ్ **సిమెంట్ రేకుల వంట షెడ్**	
1688	55	గ్రామ కంఠం		192	తామరపల్లి రమేష్ విశ్వనాథం తండ్రి రామకృష్ణ	ఇనుప రేకుల ఇల్లు	**4 వైపులా**	రోడ్	బత్తుల రాజు	దారి	కంటి బుచ్చయ్య	ఇనుపరేకుల బాత్ రూమ్ **బోరు మోటార్**	
1689	55	గ్రామ కంఠం	2-574	193	బత్తుల వీర వెంకట సూర్యవతి భర్త నాగరాజు	సిమెంట్ రేకుల ఇళ్ళు	లేదు	దారి	బత్తుల రాజు	దారి	కంటి బుచ్చయ్య	సిమెంట్ రేకుల బాత్ రూమ్ సిమెంట్ రేకుల షెడ్	
1690	55	గ్రామ కంఠం	2-575	194	బత్తుల చిన వెంకట రాజు తండ్రి వెంకట రత్నం	తాటాకుల ఇల్లు	లేదు	బత్తుల సత్యవతి	బత్తుల రాజు	దారి	ముత్యాల హరినాథ్	సిమెంట్ రేకుల షెడ్	
1691	55	గ్రామ కంఠం	2-260	195	బత్తుల పెద రాజు తండ్రి వెంకట రత్నం	ఆర్సిసి ఇల్లు	లేదు	బత్తుల వెంకటరాజు	ఖాళీ స్థలం	దారి	ముత్యాల హరినాథ్	సిమెంట్ రేకుల బాత్ రూమ్ సిమెంట్ రేకుల షెడ్ **కూల్ డ్రింక్ షాప్**	
1692	55	గ్రామ కంఠం	2-49	196	బత్తుల బలరాం తండ్రి నారయణ	పేంకుల ఇల్లు	నాలుగు వెపుల	రోడ్	ఖాళీ స్థలం	గుండెపూడి చిరంజీవి	దారి	సిమెంట్ రేకుల బాత్ రూమ్ సిమెంట్ రేకుల షెడ్–రూములు–2	
1693	55	గ్రామ కంఠం	2-49/A	197	గుండేపూడి చిరంజీవి తండ్రి రాం మోహన్ రావు	పేంకుల ఇల్లు	లేదు	రోడ్	ఖాళీ స్థలం	పరంకుశం బాల కృష్ణ	దారి	సిమెంట్ రేకుల బాత్ రూమ్ ఇనుప రేకుల షెడ్	
1694	55	గ్రామ కంఠం	3-314	198	పరంకుశం బాలకృష్ణ తండ్రి చంద్ర శేఖర్	పేంకుల ఇల్లు	లేదు	సతీష్ కుమార్	మండ నవీన్	దారి	బలరాం	సిమెంట్ రేకుల బాత్ రూమ్ **సిమెంట్ రేకుల బాత్ రూమ్ సిమెంట్ రేకుల షెడ్**	వేప 1 తాడి 2
1695	55	గ్రామ కంఠం	2-1083	199	తాళ్ళపల్లి రమేష్ గౌడ్ తండ్రి వెంకట రాజయ్య	పేంకుల ఇల్లు	లేదు	రోడ్	ముత్యాల జలకృష్ణ	దారి	పరంకుశం బాల కృష్ణ	సిమెంట్ రేకుల బాత్ రూమ్ సిమెంట్ రేకుల షెడ్	వేప 3
1696	55	గ్రామ కంఠం	2-255	200	యంద్ర వెంకటేశ్వర రావు తండ్రి మహ లక్ష్మయ్య	తాటాకుల ఇల్లు	లేదు	రోడ్	ముత్యాల జలకృష్ణ	రోడ్	పరంకుశం బాల కృష్ణ	సిమెంట్ రేకుల బాత్ రూమ్	
1697	55	గ్రామ కంఠం	3-176	201	ముత్యాల జలకృష్ణ తండ్రి వెంకటేశ్వర్లు	పేంకుల ఇల్లు	నాలుగు వెపుల	రమేష్ గౌడ్	దారి	రోడ్	బత్తుల రాజు	సిమెంట్ రేకుల బాత్ రూమ్ సిమెంట్ రేకుల షెడ్ ,సిమెంట్ రేకుల రూమ్–2 , చేతిపంపు **సిమెంట్ రేకుల పందిరి**	తాడి 1
1698	55	గ్రామ కంఠం	2-368/1	202	మండ సావిత్రి భర్త వెంకట రమణ	సిమెంట్ రేకుల ఇళ్ళు	మూడు వెపుల	మండా నవీన్	ముత్యాల చంద్రం	దారి	ఖాళీ స్థలం	సిమెంట్ రేకుల బాత్ రూమ్ సిమెంట్ రేకుల షెడ్ ,సిమెంట్ రేకుల షాపు	

మిగతా 23 లో...

కరెంటే లేదు.. డిజిటల్ బోధనట!

- యుపిలో 14 వేలకు పైగా స్కూళ్లకు విద్యుత్ లేదు



లక్నో : రాష్ట్రంలో డిజిటల్ విద్యను ప్రోత్సహిస్తున్నామని, దీనివల్ల తరగతి గదిలో విద్యార్థులకు మరింత సమర్ధవంతంగా బోధించే అవకాశం కలుగుతుందని ఉత్తరప్రదేశ్‌లో యోగి ఆదిత్యనాథ్ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటోంది. యోగి ప్రభుత్వం మాటలకు, చేతలకు ఏ మాత్రం పొంతన ఉండడం లేదు. విద్యను డిజిటలీకరణ చేయాలంటే ముందు పాఠశాలలకు విద్యుత్ సదుపాయం తప్పనిసరి. రాష్ట్రంలోని 14,630 ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలకు కరెంటు సౌకర్యమే లేదు. వీటిలో గ్రామీణ ప్రాంతాలలోని పాఠశాలలే ఎక్కువగా ఉన్నాయి. దీంతో స్మార్ట్ తరగతులు, ఆన్‌లైన్ బోధన వంటివి అక్కడ సాధ్యపడడం లేదు.

ఇటీవల జరిగిన ఓ సమీక్షా సమావేశంలో ఉత్తరప్రదేశ్‌లోని వేలాది ప్రభుత్వ పాఠశాలలకు కనీసం విద్యుత్ సదుపాయం లేదన్న విషయం వెలుగులోకి వచ్చింది. ఫ్యాన్లు, లైట్లే లేనప్పుడు ఇక డిజిటల్ బోధనకు అవకాశం ఎలా ఉంటుంది? కొన్ని పాఠశాలల దరిదాపుల్లో ఎలక్ట్రిక్ స్తంభాలు కూడా లేవు. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం పాఠశాలలకు త్వరలోనే విద్యుత్ సౌకర్యం కల్పిస్తామని హామీ ఇస్తోంది. రాష్ట్ర ప్రాథమిక విద్యా శాఖ వద్ద ఉన్న రికార్డుల ప్రకారం ప్రయాగరాజ్‌లో 309, ప్రతాప్‌ఘర్‌లో 406, ఫతేపూర్‌లో 405 పాఠశాలలకు విద్యుత్ సదుపాయం లేదు. ఉత్తరప్రదేశ్‌లో వాతావరణం వేడిగా ఉంటుంది. దీనికితోడు కరెంటు సౌకర్యం లేకపోవడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు చెమటలు కక్కుకుంటూ కాలక్షేపం చేయాల్సి వస్తోంది. చలికాలంలో అయితే పాఠశాలలు తెరచిన కొద్ది సమయం వరకూ విపరీతమైన చలిగా ఉంటుంది. పైగా మంచు పడుతుండడంతో తరగతి గదిలో చీకటి వాతావరణం అలముకొని ఉంటుంది. ఫలితంగా విద్యా బోధన సాగడం లేదు. గత రెండేళ్లుగా అధికారులు సమీక్షలు జరుపుతూ కొద్ది మొత్తంలో నిధులు విడుదల చేస్తున్నప్పటికీ అవి ఏ మూలకూ సరిపోవడం లేదు.

గ్రామీణ ప్రాంతాలలోని మూడు వేలకు పైగా పాఠశాలల సమీపంలో విద్యుత్ స్తంభాలే లేవు. కొన్ని పాఠశాలలకు ఒకటిన్నర కిలోమీటర్ల దూరంలో మాత్రమే విద్యుత్ స్తంభం కన్పిస్తుంది. 123 పాఠశాలలకు అయితే నాలుగైదు కిలోమీటర్ల దూరం వరకూ విద్యుత్ స్తంభాలు లేవు. పోనీ స్తంభాలు ఉన్న చోట అయినా పాఠశాలలకు విద్యుత్ కనెక్షన్లు ఇచ్చారా అంటే అదీ లేదు. గ్రామీణ ప్రాంతాలలో రోజుకు కనీసం 18 గంటలు కరెంట్ ఇవ్వాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. పాఠశాలలు పని చేసే సమయంలో సైతం కరెంట్ ఉండడం లేదని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు.

'ఇండియా'తోనే శరద్ పవార్

- బిజెపితో ఎప్పటికీ చేతులు కలపడు : ఎన్‌సిపి

ముంబయి : రానున్న 15-20 రోజుల్లో ఎన్‌సిపి అధినేత శరద్ పవార్ బిజెపితో చేతులు కలుపుతారని మహారాష్ట్రలోని అమరావతి ఎమ్మెల్యే రవి రాణా చేసిన ప్రకటనపై ఎన్‌సిపి స్పందించింది. ఆయన ఎప్పటికీ బీజేపీతో చేతులు కలపడని స్పష్టం చేసింది. ఇండియా ఫోరమ్‌తోనే ఉంటారని వివరించింది. "శరద్ పవార్ జాతీయ స్థాయిలో ఇండియా ఫోరమ్‌తోపాటు మహారాష్ట్రలో మహా వికాస్ అఘాడీ (ఎంవిఎ) కూటమితో కలిసి ఉంటారు" అని ఎన్‌సిపి పేర్కొన్నది. "మా పార్టీ అధినేత శరద్ పవార్ బిజెపితో చేతులు కలుపుతారని ఎవరు వాదించినా స్పందించాల్సిన అవసరం లేదు. మా పార్టీ చీఫ్ ఇండియా కూటమి, మహా వికాస్ అఘాడితో ఉంటారు. ప్రతిపక్షాలన్నింటినీ ఏకతాటిపైకి తీసుకురావడంలో ఆయన ముందున్నారు. బిజెపిని అధికారానికి దూరం చేసేందుకు ఆయనపై విపక్షాలు పెద్దఎత్తున కసరత్తు చేస్తున్నాయి. దేశానికి ప్రమాదకరమైన సిద్ధాంతాన్ని మా పార్టీ అధినేత ఎప్పటికీ అనుసరించరు. 2024 ఎన్నికల్లో బిజెపిని అధికారం నుంచి గద్దె దించేందుకు ఆయన అన్ని ప్రయత్నాలు చేస్తున్నారు" అని శరద్ పవార్ నేతృత్వంలోని ఎన్‌సిపి అధికార ప్రతినిధి మహేశ్ తపసే అన్నారు.

కన్నడ నటుడు అరెస్టు

బెంగళూర్ : వాహనాన్ని నిర్లక్ష్యంగా నడిపి ఓ మహిళ మృతికి కారణమయ్యారంటూ కన్నడ నటుడు నాగభూషణను ఆదివారం పోలీసులు అరెస్టు చేశారు. ఆయన బెంగళూర్‌లో కారును వేగంగా నడుపుతూ ఓ జంటను ఢీ కొనడంతో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న మహిళ ఆదివారం మరణించారు. బెంగళూర్‌లోని కుమారస్వామి ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో నటుడిపై ఎఫ్‌ఐఆర్ నమోదైంది. అతివేగంతోపాటు నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడంతోనే ప్రమాదం జరిగిందని పోలీసులు పేర్కొన్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శనివారం ఉదయం 9.45 గంటల ప్రాంతంలో నాగభూషణం వాహనం వసంతపుర మెయిన్‌రోడ్డు ఫుట్‌పాత్‌పై నడుస్తున్న దంపతులను ఢీ కొట్టింది. ప్రమాదం జరిగిన సమయంలో నటుడు ఉత్తరహళ్లి నుంచి కొనసకుంటె వైపు వెళుతున్నారు. ఈ ఘటనలో ప్రేమ (48) తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. ఆమె భర్త కృష్ణ (58)కు కాళ్లు, తల, పొట్టపై బలమైన గాయాలయ్యాయి. కారు ఢీకొనడంతో గాయపడిన జంటను నాగభూషణ స్వయంగా ఆస్పత్రికి తీసుకువెళ్లాడని పోలీసులు తెలిపారు.

స్పెయిన్‌లో అగ్నిప్రమాదం

- 13 మంది మృతి



మాడ్రిడ్: స్పెయిన్‌లోని ఓ నైట్‌క్లబ్‌లో ఆదివారం భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో 13 మంది మరణించారు. మరో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. అగ్నేయ స్పెయిన్‌లోని మర్సియా పట్టణంలోని రెండంతస్తుల నైట్ క్లబ్‌లో ఆదివారం ఉదయం 6గంటల సమయంలో ఈ అగ్నిప్రమాదం జరిగింది. విషయం తెలుసుకొని తక్షణమే అక్కడకు చేరుకున్న సహాయ బృందాలు మంటలను ఆర్పివేయడానికి ప్రయత్నించాయి. అయితే భారీస్థాయిలో అగ్ని, దట్టమైన పొగ అలుముకోవడంతో సిబ్బందికి లోనికి వెళ్లడం కష్టంగా మారింది. సుమారు 10 గంటల పాటు 12 అత్యవసర వాహనాలు, పదుల సంఖ్యలో సిబ్బంది శ్రమించి ఎట్టకేలకు మంటలను అదుపులోకి తెచ్చారు. క్షతగాత్రులు సమీప ఆసుపత్రులకు తరించారు.

ఒపిఎస్ పునరుద్ధరణకు కదం తొక్కిన ఉద్యోగులు

జనసంద్రంగా మారిన రామ్‌లీలా మైదానం



న్యూఢిల్లీ: పాత పింఛన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరుతూ దేశ రాజధానిలో ఉద్యోగులు కదం తొక్కారు. రామ్‌లీలా మైదానంలో నేషనల్ మూమెంట్ ఫర్ ఓల్డ్ పెన్షన్ స్కీమ్ (ఎన్‌ఎంఒపిఎస్) ఆధ్వర్యంలో భారీ ఆందోళన చేపట్టారు. దీంతో మైదానం జనసంద్రంగా మారింది. దేశం నలుమూలల నుంచి వచ్చిన ప్రభుత్వ ఉద్యోగులు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఒపిఎస్ పునరుద్ధరణకు కేంద్రం ఆమోదించినట్లయితే.. ఆ బాధ్యత రాష్ట్రప్రభుత్వాలపై ఉండబోదని తాము బలంగా విశ్వసిస్తున్నట్లు ఎన్‌ఎంఒపిఎస్ నాయకుడు విజయ్‌కుమార్ బంధు తెలిపారు. కేంద్రప్రభుత్వం పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించకపోతే, లోక్‌సభ ఎన్నికలకు ముందే.. 'ఓట్ ఫర్ ఓపీఎస్' పేరుతో దేశ వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా ఎన్‌ఎంఒపిఎస్ హెచ్చరించింది.రామ్‌లీలా మైదానంలో ఉద్యోగుల ఆందోళనలకు ఢిల్లీ ముఖ్యమంత్రి అర్వింద్ కేజ్రీవాల్ మద్దతు పలికారు. ఢిల్లీలో ప్రభుత్వ ఉద్యోగులకు ఒపిఎస్ అమలు చేయాలని ఇప్పటికే కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాసినట్లు ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ కూడా మద్దతు పలికింది. దేశానికి సేవ చేసే కార్మికులను గౌరవించేలా పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈమేరకు కాంగ్రెస్ అధికార ఎక్స్ (ట్విటర్)ఖాతాలో పోస్టు చేసింది.

ఇద్దరు మణిపూర్ విద్యార్థుల హత్యకేసులో నలుగురి అరెస్టు

ఇంఫాల్ : మణిపూర్‌లో ఇద్దరు విద్యార్థులు హత్యకు గురైన విషయం ఇటీవల సోషల్ మీడియా ద్వారా వెలుగులోకి వచ్చింది. సంచలనంగా మారిన సంగతి తెలిసిందే. ఈ కేసులతో సంబంధమున్న నలుగురు నిందితులను సిబిఐ తాజాగా అరెస్టు చేసింది. అయితే భద్రతా కారణాల రీత్యా అరెస్టైన నలుగురిని వెంటనే అస్సాంలోని గౌహతికి తరలించారు. ఈ హత్య కేసు నిందితులను పట్టుకునేందుకు పోలీసులు, ఆర్మీ బలగాలు సంయుక్త ఆపరేషన్ నిర్వహించాయి. ఇంఫాల్‌కు 51 కిలోమీటర్ల దూరంలోని ఏజెన్సీ జిల్లా చురాచంద్‌పుర్‌లో గాలించారు. నిందితులు దొరికిన వెంటనే వారిని హుటాహుటిన ఎయిర్‌పోర్టుకు తరలించారు. ఆదివారం సాయంత్రం 5.45 ప్రాంతంలో వారిని ఇంఫాల్ నుంచి అస్సాంకు తరలించాయి. ఇద్దరు విద్యార్థుల అపహరణ, హత్యకు కారణమైన నిందితులను అరెస్టు చేశామని ముఖ్యమమంత్రి బీరేన్ సింగ్ కూడా ట్విటర్‌లో ప్రకటించారు. జులైలో కనిపించకుండా పోయిన ఓ యువతి, ఓ యువకుల మృతదేహాల ఫొటోలు ఇటీవల సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఇంటర్నెట్‌పై నిషేధాన్ని సడలించడంతో హత్యల విషయం వెలుగులోకి వచ్చింది.

టర్కీ పార్లమెంట్ వద్ద ఆత్మాహుతి దాడి

అంకారా : టర్కీ పార్లమెంట్ భవనం సమీపంలో ఆదివారం ఉదయం ఆత్మాహుతి దాడి జరిగింది. ఆ దేశ అంతర్గత వ్యవహారాల మంత్రిత్వ శాఖ కార్యాలయానికి సమీపంలోనే ఈ పేలుడు జరిగినట్లు అధికారులు తెలిపారు. ఈ పేలుడులో ఇద్దరు పోలీస్ అధికారులు గాయపడ్డారని టర్కీ అంతర్గత వ్యవహారాల మంత్రి అలీ యెర్లికయ వెల్లడించారు. ఆదివారం ఉదయం ఓ వాహనంలో వచ్చిన ఇద్దరు ఉగ్రవాదులు పార్లమెంట్ వద్ద ఇంటీరియర్ మంత్రిత్వశాఖ భవనంలో ఉన్న సెక్యూరిటీ జనరల్ డైరెక్టరేట్ కార్యాలయం గేటు వద్ద ఆత్మాహుతి దాడికి పాల్పడ్డారు. పేలుడు తర్వాత భద్రతా బలగాలకు, మిగిలిన ఉగ్రవాదులకు మధ్య కాల్పులు జరిగినట్లు టర్కీ మీడియా తెలిపింది. ఈ కాల్పుల్లో రెండో ఉగ్రవాది మరణించినట్లు పేర్కొంది. వేసవి సెలవుల అనంతరం పార్లమెంటు సమావేశాలు ఆదివారం నుండి ప్రారంభం కానున్న సంగతి తెలిసిందే. సమావేశాల ప్రారంభానికి కొన్ని గంటల ముందు ఈ దాడి జరగడం గమనార్హం.

మధ్య ప్రాచ్యం గడ్డపై అమెరికా-చైనా 'టెక్ వార్'!



డచ్‌వెల్లీ: మార్కెట్ పోటీతత్వం, స్వేచ్ఛా మార్కెట్ గురించి ఇతరులకు నీతులు చెప్పే అమెరికా తనవరకు వచ్చేసరికికి అవేవీ వర్తించవన్నట్టు వ్యవహరిస్తోంది. ఆర్టిఫిసియల్ ఇంటెలిజెన్స్ (కృత్రిమ మేధ) రంగంలో తనకు ప్రధాన పోటీదారుగా ఉన్న చైనాను దెబ్బతీసేందుకు రకరకాల ఆంక్షలు పెడుతోంది. వీటన్నిటిని అధిగమించి చైనా ముందుకు వచ్చే ప్రయత్నం చేస్తోంది. మధ్య ప్రాచ్య దేశాల్లో ఆర్టిఫిసియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీ మార్కెట్‌లో చైనా ప్రవేశిస్తోంది. గత ఏడాది డిసెంబరులో చైనా అధ్యక్షుడు సీ జిన్‌పింగ్ సౌదీ అరేబియాలో పర్యటించిన సందర్భ34 ఒప్పందాలపై ఇరు దేశాలు సంతకాలు చేశాయి. ఇందుకు గాను మధ్య ప్రాచ్య దేశాలపై అమెరికా ప్రతీకార చర్యలకు దిగింది. సూపర్ కంప్యూటర్ల మొదలు ఆధునిక కార్లు సెల్‌ఫోన్‌ల వరకు ప్రతిదానికి అవసరమైన చిన్న సిలికాన్ కార్డుల సరఫరాపై ఆంక్షలు విధించింది. ఈ చిప్‌లను తయారు చేసే సంస్థ నివిడియా గత వారం ఒక ప్రకటన చేస్తూ కొన్ని మధ్య ప్రాచ్య దేశాలకు ఈ చిప్‌ల ఎగుమతులపై అమెరికా ప్రభుత్వం ఆంక్షలు విధించిందని తెలిపింది. అయితే ఆ దేశాల పేర్లను అది వెల్లడించలేదు.ఇది అమెరికా-చైనా మధ్య 'టెక్-వార్' కు ఒక సంకేతంగా పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. ప్రపంచ స్వరూపాన్నే మార్చేస్తున్న ఈ ఆర్టిఫిసియల్ ఇంటెలిజెన్స్(ఎఐ) టెక్నాలజీ రంగంలో మొదట్లో కొంత కాలం అమెరికా ఈ రంగంలో ఆధిపత్యం సాధించేందుకు చైనాకు సూపర్ కంప్యూటర్ చిప్స్ కానీ, సెమీ కండక్టర్స్ కానీ అందకుండా చేసేందుకు అనేక కుతంత్రాలకు పాల్పడింది. గత ఏడాది అమెరికా వాణిజ్య శాఖ ఒక ప్రకటన చేస్తూ చైనా, రష్యాలకు అత్యంత అధునాతన చిప్స్ ఎగుమతులపై పరిమితులు విధిస్తున్నట్లు ప్రకటించింది. ఈ ఏడాది ఆగస్టులో మరి కొన్ని ఆంక్షలు విధించింది. ఇవి లేకుండా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ని అభివృద్ధి చేయడం చాలా కష్టం. అమెరికా కేంద్రంగా ఉన్న నివీడియా, మరి కొన్ని కంపెనీలు వీటిని ఎక్కువగా ఉత్పత్తి చేస్తున్నాయి. చైనాకు దగ్గరగా మెలుగుతున్న "ఇరాన్, సౌదీ అరేబియా, యుఎఇ దేశాలపై అమెరికా గుర్రుగా ఉంది. వాషింగ్టన్‌లోని అమెరికన్ యూనివర్సిటీలో యుఎస్ విదేశాంగ విధానాన్ని బోధించే ప్రొఫెసర్ జాన్ కాలాబ్రీస్ మధ్యప్రాచ్యంలో చైనా ఉనికి అమెరికా ఆధిపత్యానికి పెను సవాల్‌గా మారనుందని హెచ్చరించారు. చమురు సంపన్నమైన దేశాలైన ఇరాన్,సౌదీ అరేబియా, యుఎఇ, ఖతార్‌లు ఎఐపై ఎక్కువ ఖర్చు చేయగల సామర్థ్యం కలిగినవి. ఇజ్రాయిల్ కూడా ఎఐ రంగంలో ఎక్కువగా పెట్టుబడులు పెడుతోంది. కాబట్టి మధ్యప్రాచ్యంలో విస్తారమైన మార్కెట్‌ను దక్కించుకోవడం కోసం ప్రపంచంలోని ప్రధాన చిప్‌మేకర్స్ కంపెనీలు పోటీ పడుతున్నాయి. చైనా ఇప్పటికే ఈ దేశాలతో సత్సంబంధాలు ఏర్పరచుకుని, సమాన భాగస్వాముల హోదాలో ఒప్పందాలు కుదుర్చుకుని ముందుకు సాగుతోంది. చైనాకు చెందిన హ్యూవెయి వంటి కంపెనీలు ఇప్పటికే మధ్య ప్రాచ్య మార్కెట్‌లో ప్రవేశించాయి.

కాల్పుల్లో ముంబయి ఉగ్ర దాడుల సూత్రధారి అనుచరుడి మృతి

ఇస్లామాబాద్ : 26/11 ముంబయి ఉగ్ర దాడుల సూత్రధారి హఫీజ్ సయీద్ అనుచరుడు కాల్పుల్లో మరణించాడు. పాకిస్థాన్ ఉగ్రవాద సంస్థ లష్కర్-ఇ-తొయిబా (ఎల్‌ఇటి) మోస్ట్ వాంటెడ్ లీడర్‌లలో ఒకడైన ముఫ్తీ ఖైజర్ ఫరూఖ్‌ను గుర్తు తెలియని వ్యక్తులు కరాచీలో కాల్చిచంపినట్లు పాకిస్తాన్ మీడియా తెలిపింది. శనివారం సమనాబాద్ ప్రాంతంలోని ఒక మతపరమైన సంస్థ సమీపంలో ఖైజర్ లక్ష్యంగా కాల్పులు జరిగినట్లు పోలీస్ వర్గాలు, మీడియా తెలిపాయి. తుపాకీ కాల్పుల్లో తీవ్రంగా గాయపడిన ఖైజర్‌ను ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మరణించినట్లు వెల్లడించాయి. ఆ ప్రాంతంలోని సిసిటివిలో రికార్డైన ఫరూఖ్‌పై కాల్పుల ఘటన సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఖైజర్ ఫరూక్ ఎల్‌ఇటి వ్యవస్థాపకుల్లో ఒకరు. 26/11 ఉగ్రదాడి సూత్రధారి హఫీజ్ సయీద్‌కి సన్నిహితుడు. తన కుమారుడు కమాలుద్దీన్ సయీద్‌ను గుర్తుతెలియని వ్యక్తులు కిడ్నాప్ చేసిన తరువాత హఫీస్ సయీద్ కాల్పుల్లో మరణించడం గమనార్హం.

న్యూయార్క్‌లో మెరుపు వరదలు



న్యూయార్క్: భారీ వర్షాల కారణంగా అమెరికాలోని న్యూయార్క్ నగరాన్ని వరదలు ముంచెత్తాయి. లోతట్టు ప్రాంతాలు, హైవేలు, విమానాశ్రయాలు, సబ్‌వేలు జలమయమయ్యాయి. లా గార్డియా విమానాశ్రయంలో ఒక టెర్మినల్‌ను మూసివేశారు. శుక్రవారం పలుచోట్ల 20 సెంటీమీటర్ల వరకు వర్షపాతం నమోదైంది. అన్ని బహిరంగ ప్రదేశాల్లోకి నీరు చేరడంతో జనజీవనం స్తంభించింది. గవర్నర్ కాథీ హోచుల్ న్యూయార్క్ నగరం, లాంగ్ ఐలాండ్,న హడ్సన్ వ్యాలీలో అత్యవసర పరిస్థితిని ప్రకటించారు. ప్రజలు సురక్షితంగా ఉండాలని, వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రయాణించకుండా ఉండాలని గవర్నర్ కోరారు. రానున్న రోజుల్లో భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేస్తున్నారు.

4 నుంచి ఎలక్టోరల్ బాండ్ల విక్రయం

- ఇది 'చట్టబద్ధమైన లంచం' : కాంగ్రెస్

న్యూఢిల్లీ: 28వ విడత ఎలక్టోరల్ బాండ్ల అమ్మకాలు ఈ నెల 4 నుంచి మొదలుకానున్నాయి. పది రోజుల పాటు అందుబాటులో ఉంటాయి. వీటిని భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్‌బిఐ) ద్వారా మాత్రమే విక్రయిస్తారు. రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, మిజోరం రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఈ నిర్ణయం వెలువడింది. ఈ రాష్ట్రాల్లో ఎన్నికల తేదీలను త్వరలో ప్రకటించే అవకాశం ఉంది. దీనిని "చట్టబద్ధమైన లంచం" అని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పి చిదంబరం శనివారం అభివర్ణించారు ఇది బిజెపికి "బంగారు పంట" అని ఆయన ఎక్స్‌లో ట్వీట్ చేశారు. ఢిల్లీలోని ప్రభువులకు నజరానాగా క్రోనీ క్యాపిటలిస్టులు తమ చెక్ బుక్‌లను తెరుస్తారు" అని ఆయన వ్యాఖ్యానించారు. .ఈ ఎలక్టోరల్ బాండ్లను కొనుగోలు చేసిన కేపిటలిస్టులు తమకు నచ్చిన రాజకీయ పార్టీకి విరాళంగా ఇస్తారు. అయితే, ఈ ఎలక్టొరల్ బాండ్ల సిస్టమ్ ప్రారంభించినప్పటి నుండి దాదాపు 90 శాతానికిపైగా బాండ్లు బిజెపి ఖాతాలో జమ అవుతున్నాయి. ఇది పెద్ద ఫ్రాడ్ అని వామపక్షాలు వీటిని ప్రవేశపెట్టినప్పుడే విమర్శించాయి. .మొదటి విడత ఎలక్టోరల్ బాండ్ల విక్రయం మార్చి 2018లో జరిగింది. ఎలక్టోరల్ బాండ్‌లను భారతీయ పౌరులు లేదా దేశంలో విలీనం చేసిన లేదా స్థాపించబడిన సంస్థలు కొనుగోలు చేయవచ్చు.గత లోక్‌సభ లేదా శాసనసభ ఎన్నికలలో పోలైన ఓట్లలో 1% కంటే తక్కువ కాకుండా ఓట్లు పొందిన రిజిస్టర్డ్ రాజకీయ పార్టీలు ఎలక్టోరల్ బాండ్ల ద్వారా నిధులు పొందేందుకు అర్హులు.ఎలక్టోరల్ బాండ్ల పథకం దేశంలోని ఎన్నికల వ్యవస్థను, ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసే విధంగా నరేంద్ర మోదీ ప్రభుత్వం చేపడుతున్న అత్యంత "దౌర్జన్య చర్యల"లో ఒకటి అని ప్రతిపక్ష పార్టీలే కాదు, పలువురు రాజకీయ విశ్లేషకులు కూడా వ్యాఖ్యానించడం గమనార్హం.

యుపిలో మరో నిందితుడి కాల్చివేత

- ఆరేళ్లలో 183 మంది బలి

లక్నో : ఉత్తరప్రదేశ్‌లోని హర్దోయ్‌లో ఆరు సంవత్సరాల బాలికపై అత్యాచారం చేశాడని ఆరోపణలు ఎదుర్కొంటున్న ఓ వ్యక్తిని పోలీసులు శనివారం కాల్చి చంపారు. వైద్య పరీక్షకు తీసుకొని వెళుతుండగా నిందితుడు తమ కస్టడీ నుండి తప్పించుకొని పారిపోయాడని, దీంతో అతని కాలిపై కాల్పులు జరిపామని పోలీసులు చెబుతున్నారు. పోలీసుల నుండి తప్పించుకొని వెళ్లిన రెండు గంటల వ్యవధిలో నిందితుడు ఓ నాటు తుపాకీని సంపాదించాడని వారు తెలిపారు. ఒక కాలువ సమీపంలో నిందితుడు కన్పించాడని, తమను చూసి కాల్పులు జరిపాడని, దీంతో తాము కూడా ఎదురు కాల్పులు జరపాల్సి వచ్చిందని వివరించారు. నిందితుడు ఎలా తప్పించుకోగలిగాడన్నది పోలీసులు చెప్పడం లేదు. నిందితుడి మృతదేహం వద్ద తుపాకీ, కొన్ని తూటాలు లభించాయి. ఎదురు కాల్పులలో కొందరు పోలీసులు కూడా స్వల్పంగా గాయపడ్డారని అంటున్నారు. కస్టడీ నుండి నిందితుడు తప్పించుకునే సమయంలో విధినిర్వహణలో ఉన్న పోలీసులపై చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

2017 మార్చి నుండి 2023 మార్చి వరకూ యోగి ఆదిత్యనాథ్ పాలనలో ఉత్తరప్రదేశ్‌లో 183 మంది వ్యక్తులు ఎదురు కాల్పుల ఘటనల్లో చనిపోయారు. ఇవన్నీ ఎన్‌కౌంటర్లేనని పోలీసులు చెప్పారు. ఇవి ముందస్తు పథకం ప్రకారం జరిగిన ఘటనలేనని, చట్టాన్ని ఉల్లంఘించి పోలీసులు ప్రజల ప్రాణాలు పొట్టనపెట్టుకున్నారని హక్కుల కార్యకర్తలు ఆరోపించారు. ఈ ఘటనల్లో 4,947 మంది గాయపడ్డారు. వీరిలో చాలా మందికి కాలిపై గాయాలవడం గమనార్హం. యుపిలో జరిగిన ఎన్‌కౌంటర్లపై సుప్రీంకోర్టు సమగ్ర నివేదికలు కోరింది. ఇవి బూటకపు ఎన్‌కౌంటర్లు కావని, ప్రభుత్వ ప్రోద్బలంతో జరిగినవి కూడా కావని సర్కారు అంటోంది.

మహిళకు పోలీసుల లైంగిక వేధింపులు

- యుపిలో మరో దారుణం

లక్నో : కాబోయే భర్తతో కలిసి పార్కుకు వెళ్లిన మహిళను పోలీసులు లైంగికంగా వేధించారు. కోరిక తీర్చాలంటూ ఆమె పట్ల అసభ్యంగా ప్రవర్తించారు. భారీగా డబ్బులు డిమాండ్ చేశారు. చివరకు రూ.1000 బలవంతంగా పేటీఎం ద్వారా ట్రాన్స్‌ఫర్ చేయించుకున్నారు. ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్‌లో ఈ సంఘటన జరిగింది. సెప్టెంబర్ 13న నోయిడాకు చెందిన 22 ఏళ్ల మహిళ, 23 ఏళ్ల కాబోయే భర్తతో కలిసి ఘజియాబాద్‌లోని సాయి ఉపవన్ పార్క్‌కు వెళ్లింది. పోలీస్ రెస్పాన్స్ వాహనంలో విధులు నిర్వహించే ముగ్గురు పోలీసులు ఆ జంటను వేధించారు. కాబోయే భర్త చెంపపై కొట్టారు. కోరిక తీర్చాలని ఆ మహిళను పోలీస్ కానిస్టేబుల్ రాకేష్ కుమార్ బలవంతం చేశాడు. ఆమె పట్ల అసభ్యంగా ప్రవర్తించాడు. ఆ జంటను విడిచిపెట్టేందుకు ఒక పోలీస్ పది వేలు, మరో పోలీస్ ఏకంగా రూ.5.5 లక్షలు డిమాండ్ చేశాడు. ఆ జంటను సుమారు మూడు గంటలపాటు వేధించారు. చివరకు ఆ మహిళ మొబైల్‌లోని పేటీఎం యాప్ నుంచి రూ.1,000 ట్రాన్స్‌ఫర్ చేసుకుని విడిచిపెట్టారు. ఆ తరువాత కూడా పోలీసులు ఆ మహిళను వేధించారు. సెప్టెంబర్ 19న రాకేష్ కుమార్ ఆమెకు ఫోన్ చేశాడు. తన కోరిక తీర్చాలని అసభ్యంగా మాట్లాడాడు. ఆమె ఆ కాల్‌ను రికార్డ్ చేసింది. సెప్టెంబర్ 22న ఆ ముగ్గురు ఆమె ఇంటికి వెళ్లడంతో, ఆమె విసిగిపోయింది.

భారత్ అతి పెద్ద వాటాదారు

- మాల్దీవుల నూతన అధ్యక్షుడి సలహాదారు వ్యాఖ్య

మాలె: హిందూ మహా సముద్ర ప్రాంతంలో భారత దేశం అతిపెద్ద వాటాదారు అని మాల్దీవుల కొత్త అధ్యక్షుడు మహ్మద్ ముయిజ్జు చెప్పారు. మాల్దీవుల అధ్యక్ష ఎన్నికల్లో ప్రతిపక్ష నేత మహ్మద్ ముయిజ్జు విజయం సాధించడంతో తన అతి పెద్ద పొరుగు దేశంతో మాల్దీవుల సంబంధాల గురించి ఆందోళన చెందాల్సిన పని లేదని ఆయన సలహాదారు, పిపిఎం పార్టీ ఉపాధ్యక్షుడు మహ్మద్ షరీఫ్ (ముండు) స్పష్టం చేశారు. ముయిజ్జును అభినందిస్తూ ప్రధాని నరేంద్ర మోడీ ఆదివారం ఉదయం ట్వీట్ చేశారు.' కాల పరీక్షకు తట్టుకుని నిలబడిన భారత్-మాల్దీవుల ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడానికి, హిందూ మహా సముద్ర ప్రాంతలో సహకారాన్ని పెంపొందించుకోడానికి భారత్ కట్టుబడి ఉంది' అని ఆ ట్వీట్‌లో మోడీ పేర్కొన్నారు. ఎన్నికల ప్రచార సమయంలో ద్వీప దేశంలో భారత సైన్యం కార్యకలాపాలకు సోలీ ప్రభుత్వం అనుమతించడాన్ని ముయిజ్జు తీవ్రంగా విమర్శించారు. మొదట్లో 'ఇండియా అవుట్' అని పిపిఎం-పిఎన్‌సి ప్రతిపక్ష కూటమి నినదించడంతో ముయిజ్జు బీజింగ్‌కు సన్నిహితంగా ఉన్నారనే భావన ఏర్పడింది. గతంలో పిపిఎం పార్టీకి చెందిన యామీన్ ప్రభుత్వం (2013-18) అధికారంలో ఉండగా భారత్-మాల్దీవుల మధ్య సంబంధాలు అనేక ఒడుదొడుకులు ఎదుర్కొన్నాయి. 2018లో ద్వీప దేశం నుంచి భారత సైన్యాన్ని, హెలికాప్టర్లను వెనక్కి తీసుకోవాలని యామీన్ ప్రభుత్వం భారత్‌ను కోరింది. ఆ తరువాత ప్రతిపక్షంలో ఉండగా కూడా దీనిపై డిమాండ్ చేసింది.

మాల్దీవుల భూభాగం విస్తీర్ణం మొత్తం 298 చదరపు కిలో మీటర్లు. జనాభా 5.21 లక్షల జనాభా, బ్రిటిష్ పాలన నుండి 1965 జులైలో స్వాతంత్ర్యం పొందిన ఈ ఇస్లా మిక్ దేశం షాంఘై సహకార కూటమిలో డైలాగ్ పార్టనర్‌గా ఉంది.

చంద్రయాన్ మాదిరిగా భారత్-అమెరికా సంబంధాలు వృద్ధి

- ఎస్ జైశంకర్



వాషింగ్టన్ : భారత్-అమెరికా మధ్య సంబంధాలు అత్యంత ఉన్నత స్థాయికి చేరుకున్నాయని, మోడీ ప్రభుత్వం వీటిని మరోస్థాయికి తీసుకుని వెళ్లనుందని కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ తెలిపారు. చంద్రయాన్ ప్రాజెక్టు మాదిరిగానే ఇరు దేశాల సంబంధాలు చంద్రుడిపైకి, అంతకుమించి పైకి కూడా వెళతాయని అన్నారు. వాషింగ్టన్‌లోని ఇండియా హౌస్‌లో భారత రాయబార కార్యాలయం ఏర్పాటు చేసిన 'సెలబ్రేటింగ్ కలర్స్ ఆఫ్ ఫ్రెండ్‌షిప్' అనే కార్యక్రమంలో కేంద్ర మంత్రి ఎస్ జైశంకర్ మాట్లాడారు. ఇరు దేశాల మధ్య సంబంధాలు ప్రస్తుతం అత్యంత ఉన్నత స్థాయిలో ఉన్నాయని చెప్పడమే కాదు, ఇవి వేరే స్థాయికి, వేరే ప్రదేశానికి కూడా తీసుకుని వెళ్లబోతున్నామని జైశంకర్ చెప్పారు. ద్వైపాక్షిక సంబంధాల నిర్మాణంలో ప్రవాసుల సహకారం అద్భుతమని చెప్పారు. భారత్‌లో ఇటీవల జరిగిన జీ20 సమావేశాలు గురించి మాట్లాడుతూ సభ్య దేశాల కృషితోనే సమావేశాలు విజయవంతమయ్యాయని చెప్పారు. ముఖ్యంగా అమెరికా నుంచి లభించిన సహకారం, మద్దతు, అవగాహనతో ఈ సమావేశాలను విజయవంతం చేయగలిగామని అన్నారు. అలాగే, ప్రస్తుత భారతదేశం గతంలోని భారత్‌దేశం కంటే భిన్నమైనదని అన్నారు. ప్రస్తుత భారతదేశానికి చంద్రయాన్, జి-20 సమావేశాలను సమర్థవంతంగా నిర్వహించే సామర్థ్యం ఉందని చెప్పారు. కోవిడ్ సమయంలో తన దేశప్రజలకు మాత్రమే సహాయం చేయకుండా, సుమారు 100 ప్రపంచ దేశాలకు భారత్ చేయి అందించిందని జైశంకర్ తెలిపారు.





మీకోసం

ఇడ్లీ, దోశల పిండి త్వరగా పులిసిపోకుండా ఉండాలంటే అందులో రెండు తమలపాకులు వేయాలి.

జీవన సౌరభం

ఆలోచించి తీసుకున్న నిర్ణయం, కష్టపడి తెచ్చుకున్న అవకాశం, ఓటమి తర్వాత వచ్చే అనుభవం, గొప్ప వ్యక్తిత్వం వల్ల వచ్చే అభిమానం ఎప్పటికీ వృధాపోవు.

మహాత్ముడు



పోరు బందరులో పుట్టారు
చక్కని విద్యను నేర్చారు
తల్లి మాటలు విన్నారు
వ్యసనాలకు దూరంగా ఉన్నారు

బారిష్టర్ చదివారు
దక్షిణాఫ్రికా వెళ్లారు
జాతి వివక్ష చవి చూశారు
పోరు బాటనే పట్టారు

భారతదేశం వచ్చారు
సబర్మతి ఆశ్రమం నిర్మించారు
చంపరాన్ సత్యాగ్రహం చేశారు
నీలిమందు రైతులకు తోడు నిలిచారు

బ్రిటిష్ దమన నీతిని నిరసించారు
ఉప్పు పన్ను వ్యతిరేకించారు
దండి సత్యాగ్రహం చేశారు
జాతిని ఏకతాటిపై నడిపారు


అహింస మార్గములో నడిచారు
సహాయ నిరాకరణకు పిలుపునిచ్చారు
స్వదేశీ ఉద్యమం చేపట్టారు
కుటీర పరిశ్రమలకు చేయూతనిచ్చారు

క్విట్ ఇండియా నాదం చేశారు
బ్రిటిష్ పాలకులను వణికించారు
జైలు జీవితం గడిపారు
నిరాడంబరతకు అద్దంగా నిలిచారు

భరతమాత దాస్య సంకెళ్లు తెంచారు
భారతీయులకు స్వేచ్ఛ వాయువులను తెచ్చారు
జాతిపితగా నిలిచారు
ఎవరో అది ఎవరో
మీ అందరికీ తెలుసు కదా
మహాత్ముడిగా నిలిచిన గాంధీ కథ!


– మొర్రి గోపి
88978 82202

చుక్కలు కలపండి



పిల్లలూ, ఇక్కడ వరుసగా ఉన్న అంకెలను కలిపితే అందమైన బొమ్మ వస్తుంది. ట్రై చేయండి.

నేను గీసిన బొమ్మ





M.shrinjay Ram Naik
5th class,
Aravinda High School,
Kunchanapalli.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

పట్టుదలతోనే విజయం

నేడున్న సమాజంలో ఆడ పిల్లలంటే ఏదో ఒక చులకనభావం... వాళ్లు ఏమీ చేయలేరనీ, సాధించలేరనే పురాతన భావజాలం నేటికీ కొనసాగుతోంది. అలాంటి యుగయుగాల భావజాలం సరికాదనీ, మేమూ అన్ని రంగాల్లోనూ రాణిస్తామని మహిళలు అనేక సందర్భాల్లోనూ చాటిచెబుతున్నారు. ఇంట్లో కుటుంబ పెద్దయిన తండ్రి ఉంటే పిల్లల ఆలనాపాలనా చూస్తారు. తండ్రి అనారోగ్యం కారణంతోనే మరే ఇతర కారణంతోనైనా చనిపోతే ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందులతో కకావికలమైపోవటం ఖాయం. సరిగ్గా ఇలాంటి ఘటనే ఉత్తరాఖండ్ రాష్ట్రంలో జరిగింది. చిన్నవయస్సులోనే తండ్రిని కోల్పోవటంతో ఓ యువతి తన కుటుంబాన్ని తొమ్మిదిమందితో వ్యవసాయాన్నే నమ్ముకుని అద్భుతాలు చేయటం తాజాగా ప్రశంసనీయంగా మారింది.

ఉత్తరాఖండ్‌లోని రుద్రప్రయాగ్‌లోని సౌద్ ఉమ్రేలా గ్రామానికి చెందిన సురేంద్ర సింగ్ రావత్‌ది చిన్నపాటి వ్యవసాయ కుటుంబం. ఆయనకు భార్య, ఎనిమిది మంది కుమార్తెలు ఉన్నారు. వ్యవసాయం ద్వారా వచ్చిన ఆదాయంతోనే కుటుంబపోషణ. ఆ గ్రామం పూర్తిగా కొండప్రాంతంలో ఉంది. తన శక్తియుక్తులను జోడించి ఉన్న కొద్దిపాటి పొలంలో వివిధ పంటలు, కూరగాయలు వంటివి పండిస్తే రావత్ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. 2009లో ఆయన మృత్యువాత పడ్డారు. పెద్ద కుమార్తె బబిత రావత్. ఆమె వయస్సు అప్పటికి 13 సంవత్సరాలే.. ఇంటర్మీడియట్ చదువు పూర్తయ్యింది. పై చదువులకు వెళ్లే పరిస్థితి లేదు. ఏడుగురు తోబుట్టువులతో సహా తల్లితో కలిపి తొమ్మిది మంది కుటుంబ సభ్యులు ఉన్నారు. కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లోకి నెట్టేయబడింది. ఏమి చేయాలో దిక్కుతోచని పరిస్థితి! తండ్రి బతికున్నప్పుడు వ్యవసాయం చేస్తూ కుటుంబాన్ని సాకేవాడు. ఆయన మరణించాక వ్యవసాయం మూలన పడింది.

వ్యవసాయమే ఆధారంగా...

చదువును పూర్తి చేయడంతో పాటు, కుటుంబ బాధ్యతను తన చిన్న భుజాలపై వేసుకొంది బబిత. కుటుంబ పోషణ కోసం వ్యవసాయం చేయాలని నిర్ణయించుకుంది. తొలుత కుటుంబ సభ్యులు, చుట్టుపక్కలవాళ్లు కూడా 'నీ వల్ల అవుతుందా?' అంటూ నిరుత్సాహపరిచారు. అయినా వెనుకంజ వేయలేదు. నాగలి పట్టింది. అరక దున్నింది. పంటలు పండించింది. దిగుబడులు ఆశించిన వాటికంటే మెరుగ్గానే వచ్చాయి. ఆమెలో నమ్మకం మరింత పెరిగింది. సొంతంగా ఉన్న పొలానికి తోడు మరికొంత పొలాన్ని కౌలుకు తీసుకుని వ్యవసాయం చేసింది. వాటిలోనూ మంచి ఫలితాలను సాధించింది.







చావా?.. సాగా..!

తండ్రి చనిపోయినప్పుడు బబిత రావత్ కన్నీటి పర్యంతమైంది. తరువాత బాధ్యత గుర్తొంచింది. తపన ఉంటే సాధించలేనిది ఏదీ లేదని ప్రపంచానికి నిరూపించాలని అనుకుంది. ఆత్మస్థైర్యంతో ముందుకు సాగింది. అనతికాలంలోనే వందలాది మందికి ఉపాధి కల్పించే స్థాయికిచేరింది.

ప్రస్తుతం 27 ఏళ్ల వయసున్న బబిత, భారతీయ కుటుంబంలో పురుషుడు మరణించిన తర్వాత కుటుంబ బాధ్యతలను నిర్వహించడానికి పురుష సభ్యులు మాత్రమే అర్హులనే పాత అపోహను తొలగించాలని కోరుతోంది.

నాన్నే నాకు స్ఫూర్తి...

'వ్యవసాయంలో ఎంత శ్రమ ఉన్నా. నాన్న చాలా ఓర్పుగా చేసేవారు. ప్రయత్నిస్తే ఏ రంగంలోనైనా విజయం సాధించొచ్చునని చెబుతుండేవారు. అతని దృఢ సంకల్ప శక్తి, కృషితో నేను ఎప్పుడూ ప్రేరణ పొందాను' అని బబిత తన తండ్రి గురించి చెబుతూ చెప్పింది. '13 సంవత్సరాల వయస్సులో, నేను పొలంలో నాగలి పట్టుకుని పరిగెత్తినప్పుడు, నేను ఎప్పుడూ అలసిపోలేదు. ప్రతి రోజూ పని ముగిసే సమయానికి, నాలో ఒక కొత్త శక్తి ఉంది, అది నన్ను ఈ రోజు విజయవంతమైన దశకు తీసుకొచ్చింది. 'వ్యవసాయ ఆదాయం మా ఇంటి ఖర్చులను తీరుస్తున్నప్పుడు అది నా కుటుంబ సభ్యుల ముఖాల నుండి దు:ఖాన్ని దూరం చేసింది. ఇది నాకు చాలా సంతృప్తినిచ్చింది' అని బబిత చెప్పారు.

ఐదుకిలోమీటర్లు వెళ్లి పాలుపోసేది

బబిత జీవితం తన వయస్సులో ఉన్న ఇతర పిల్లల లాగా ఎప్పుడూ సుఖంగా లేదు. కానీ ఆమె ఎప్పుడూ నిరుత్సాహం పొందలేదు. ప్రతిరోజూ సరికొత్త ఉత్సాహంతో ముందుకు సాగింది. రోజూ ఉదయం పొలానికి వెళ్లి పనులు పూర్తయ్యాక ఐదు కిలోమీటర్లు నడిచి రుద్రప్రయాగ వెళ్లి ఖాతాదారులకు పాలు పోసి ఇంటికి వచ్చేది.

సవాళ్లతో స్వయం ఉపాధి దిశగా పయనం

పర్వత ప్రాంతంలో వ్యవసాయం ఏమాత్రం ఆషామాషీ కాదు. వర్షాలు, వరదలు, ప్రకృతి వైపరీత్యాలు వాటిలో భాగమే. ఇవే కాకుండా సమాజం నుంచి ఒత్తిళ్లు, జీవనయాన సమస్యలు వంటివి అనేక జీవిత సవాళ్లను ఎదుర్కొన్నారు. ప్రకృతి అడుగడుగునా పరీక్షిస్తున్నా వాటి విషయ పరీక్షలను తట్టుకుని వ్యవసాయంలో రాటుతేలింది. తన పొలాల్లో దాదాపు అన్ని రకాల కూరగాయలను ఉత్పత్తి చేయిస్తోంది. గత రెండేళ్లుగా ఆమె పుట్టగొడుగుల పెంపకంలోనూ ప్రావీణ్యత సాధించారు. సరికొత్తగా వ్యవసాయం చేస్తూ పత్యక్షంగానూ, పరోక్షంగా మరో 100 మందికి ఉపాధి అవకాశం కల్పిస్తున్నారు. ఇతర ఆదాయ మార్గాలను చూపిస్తున్నారు. జీవనోపాధి అవకాశాలపై అవగాహన కల్పిస్తున్నారు.

పలువురి ప్రశంసలు

వ్యవసాయం ద్వారా కుటుంబపోషణతో పాటుగా పలువురికి ఉపాధి కల్పిస్తున్నందుకు బబితారావత్ కృషి జిల్లా నుంచి రాష్ట్రానికి వ్యాపించింది. రాష్ట్ర ప్రభుత్వం ఆమెను 'సక్సెస్‌ఫుల్ ఎంటర్‌ప్రెన్యూర్ అవార్డు'తో సత్కరించింది.

సంజయ్‌చౌహాన్ ప్రోత్సాహం

చమోలి నివాసి సంజయ్ చౌహాన్ కూడా బబిత కృషికి సహకరించారు. 'సంజయ్ ఎప్పుడూ నాకు గైడ్‌గా సహాయం చేశాడు. అతను నాకు ధైర్యాన్ని పెంచాడు. విజయాన్ని చేరుకోవడానికి నాకు సహాయం చేశాడు' అని బబిత రావత్ పేర్కొన్నారు.




కాలానుగుణంగా సినిమా తన దిశ, దశను మార్చుకుంటూ నడవడం ఎప్పుడూ జరిగేదే. సినిమా పుట్టుక నుండి ఇప్పటివరకు ఎన్నో మార్పులు, చేర్పులు చూస్తున్నాం. జానపదాలు, పౌరాణికాలు దాటి కుటుంబ అనుబంధాలు, ఆప్యాయతలు, ప్రేమ, పెళ్లి, సమాజ చైతన్యం, సమకాలీన పరిస్థితులు, బయోపిక్‌లు ఇలా ఒకటేమిటి ఎన్నో వైవిధ్యాల కలబోతైన సినిమాని ఆస్వాదించాం. వేనోళ్ల కీర్తించాం. అయితే ఈ మధ్య కాలంలో వస్తున్న సినిమాలు గమనిస్తే హీరో ఎలివేషన్ ఎక్కువగా కనపడుతోంది. మన తెలుగు సినిమాల్లో హీరో పాత్ర చుట్టూనే కథ తిరుగడం ఎప్పుడో మొదలైనా ప్రస్తుతం హీరోయిజం ఎక్కువైంది. 'ఫలానా సినిమాలో మా హీరో

హీరో ఎలివేషన్ ఎక్కువైంది.. ఎందుకు?

పరిచయ సన్నివేశం అదిరిపోయింది. అప్పుడు అతను వేసుకున్న డ్రస్, చెప్పులు, హెయిర్‌స్టైల్, నడిచిన తీరు అద్భుతంగా తెరకెక్కించారు' అంటూ అభిమానులు తమ హీరోల ఇంటర్‌డక్షన్ సీన్ల గురించి మాట్లాడుకోవడం పాత కథ. ఇప్పుడు.. 'మీ హీరో సినిమాలో ఎన్ని ఫైట్లు ఉన్నాయి? పవర్ ఫుల్ డైలాగులు ఎన్ని పెట్టారు? విలన్లు ఎంతమంది? హీరోయిన్‌ను ఎన్ని సార్లు ఏడిపించాడు? పాటలెన్ని? ఎక్కడ తీశారు?' వంటి ప్రశ్నలు కొత్తవి.







హీరో పాత్రను ప్రభావవంతంగా కంటే ప్రతిభావంతంగా చూపించడమే సినిమా లక్ష్యంగా మారిపోయింది. స్త్రీ, పురుషులకు సమాన అవకాశాలు ఇవ్వాలని, వివక్ష లేని సమాజం రావాలని కలలుకంటున్న సామాన్యజనంలో, స్త్రీ కంటే పురుషుడు ఒకింత ఎక్కువనే భావన వచ్చేలా సినిమాలు తీయడం వెనుక అర్థం ఏంటి? ఈ భావజాలం ఎక్కడిది?

హీరో ప్రతిభను అరిచి, గోల చేసి మరీ చూపించడాన్ని మొదలుపెట్టిన దర్శకుల్లో రాజమౌళి, వివి వినాయక్, బోయపాటి, కొరటాల వంటి దిగ్గజ దర్శకులు అగ్రభాగంలో నిలుస్తారు. వారు తీసిన సినిమాల్లో హీరో చాలా శక్తిమంతుడు. వందమందిని సైతం ఒక్కచేత్తో నరికేస్తాడు. తొలుత విలన్‌చేత చావుదెబ్బలు తిన్నా చివరికి హీరో ఒక్కడే విలన్‌ని హతమారుస్తాడు. హీరోకి ఎందుకంత ప్రాధాన్యత? ఆ తరహా హీరో పాత్రల ప్రభావం సమాజాన్ని ఏ వైపు నడిపిస్తుంది?

హీరోల నడక, జుట్టు, చెప్పులు, దుస్తులు, నగలు ఎన్ని అనుకరించినా నష్టం లేదు. అదే ఆ హీరో సినిమాలో నడతను అనుకరిస్తే మాత్రం ఫలితాలు చాలా తీవ్రంగా ఉంటాయి. ఆడపిల్లలపై దాడులు పెరిగిపోవడానికి లక్ష కారణాలు ఉన్నా వాటన్నింటికీ మూలం దాడి చేసిన ఆయా వ్యక్తులు, నిందితులు తమకు తామే హీరోలమని అనుకోవడం కూడా ఒక కారణం. అందుకే తామేం చేసినా వినాలని, ఏం అడిగినా ఇవ్వాలని, తమ కంటే తక్కువని మహిళలపై చిన్నచూపు చూస్తున్నారు. విద్యలో, ఉపాధిలో, ఉన్నత శిఖరాలు అందుకోవడంలో పురుషులతో పోటీపడుతున్నారు నేటి మహిళలు. వారి అభివృద్ధి సమాజానికి దిక్సూచీలా నిలుస్తుంది. కానీ ఈ పరిణామాన్ని సమాజంలో ఓ వర్గం జీర్ణించుకోలేకపోతోంది. అందుకే తమ గొప్పతనాన్ని, శక్తిసామర్థ్యాలను, కోపాన్ని, అసూయని, ద్వేషాన్ని హీరో పాత్రల్లో చూడాలనుకుంటున్నారు. వారిని ఆనందింపజేయడం కోసమే హీరో ప్రతిభను తారాస్థాయిలో చూపించడం మొదలైంది.



వృత్తిదారుడు, చెప్పులు కుట్టేవాడు, వడ్రంగి, దర్జీ, గాయకుడు, నర్తకుడు, కళాకారుడు హీరో పాత్రల్లో కనిపించి చాలా రోజులైంది. పోకిరీ, రౌడీ, ఖైదీ, దొంగ, స్మగ్లర్, అండర్‌వరల్డ్ డాన్, మత్తుపదార్థాల బానిస, అమ్మాయిలను ఏడిపించే శాడిస్టులు హీరో పాత్రల్లో ప్రవేశించారు. ఇప్పుడు ఆ పాత్రలనే మరింత శక్తిమంతంగా, సమాజాన్ని



శాసించే నియంతలుగా చూపిస్తున్నారు. 'సినిమాల్లో హీరో ఎలివేషన్ చూపించడం ఈ మధ్య ఎక్కువైంది. పురుషుల్లో ఆత్మనూన్యత పెరిగిపోవడమే దీనికి కారణమ'ని ఇటీవల విశేష ప్రజాదరణ పొందిన 'ఆర్‌ఆర్‌ఆర్', 'పుష్ప' సినిమాలపై బాలీవుడ్ నటుడు నసీరుద్దీన్ షా చేసిన వ్యాఖ్యలు ఈ సందర్భంగా గుర్తుచేసుకోవాలి. భిన్న జాతులు, వర్గాలు, మతాల మధ్య ఎక్కువ, తక్కువ అనే వ్యత్యాసం రావడం సమాజానికి చేటు. సాధ్యమైనంత వరకు ఆ భావాన్ని పారద్రోలే ప్రయత్నాలు చేయాలి. అలా కాక ఆ వ్యత్యాసాన్ని మరింత ఎక్కువచేసి చూపించడం సర్వత్రా ఆమోదయోగ్యం కాదు.

పతకాల హోరు

ఒకే రోజు రెండు స్వర్ణాలతో సహా 15 పతకాలు

- అవినాశ్, తేజిందర్‌లకు పసిడి
- షూటింగ్‌లో మరో బంగారు పతకం
- బ్యాడ్మింటన్ మెన్స్ జట్టుకు సిల్వర్
- జ్యోతి ఎర్రాజి, నందినిలకు వెండి, కాంస్యం
- హాంగ్జౌ 2023 ఆసియా క్రీడలు

హాంగ్జౌలో టీమ్ ఇండియా అథ్లెట్లు సత్తా చాటారు. ఆదివారం ఒక్కరోజే భారత క్రీడాకారులు ఏకంగా 15 పతకాలు సొంతం చేసుకున్నారు. అథ్లెటిక్స్‌లో అవినాశ్ సబ్లె, తేజిందర్ పాల్ సింగ్‌లు పసిడి సాధించగా.. షూటింగ్‌లో మరో గోల్డ్ మెడల్ దక్కింది. తెలుగు తేజాలు జ్యోతి ఎర్రాజి, నందిన అగసార ట్రాక్‌పై దుమ్మురేపారు. బ్యాడ్మింటన్‌లో మెన్స్ జట్టు చారిత్రక సిల్వర్ మెడల్‌తో మెరిసింది. 13 పసిడి, 21 రజతాలు, 19 కాంస్యాలు సహా 52 మెడల్స్ సాధించిన భారత్ పతకాల పట్టికలో నాల్గో స్థానంలో నిలిచింది.

హాంగ్జౌ : ట్రాక్ అండ్ ఫీల్డ్‌లో మన ప్రభంజనం మొదలైంది. మెన్స్ 3000మీటర్ల స్టీపుల్‌ఛేజ్‌లో అగ్రశ్రేణి స్ప్రింటర్ అవినాశ్ సబ్లె స్వర్ణం సాధించగా, మెన్స్ షాట్‌పుట్‌లో తేజిందర్ పాల్ సింగ్ బంగారు పతకం కైవసం చేసుకున్నాడు. 3000 మీటర్ల స్టీపుల్‌ఛేజ్ రేసును అవినాశ్ 8 నిమిషాల 19.50 సెకండ్లలోనే ముగించి స్వర్ణం దక్కించుకున్నాడు. జపాన్ స్ప్రింటర్లు సిల్వర్, కాంస్య పతకాలు సాధించారు. ఆసియా క్రీడల రికార్డు బద్దలుకొట్టిన అవినాశ్ సబ్లె పసిడి ప్రదర్శనతో మెరిశాడు. షాట్‌పుట్‌లో తేజిందర్ పాల్ సింగ్ అంచనాలను అందుకున్నాడు. ఫైనల్లో చివరి ప్రయత్నంలో ఇనుప గుండును 20.36 మీటర్ల దూరం విసిరిన తేజిందర్ పాల్ పసిడి పతకం సొంతం చేసుకున్నాడు. ఫైనల్లో ఏకంగా మూడు సార్లు ఫౌల్ అయిన తేజిందర్ పాల్ 19.51, 20.06 మీటర్ల దూరం ఇతర ప్రయత్నాల్లో విసిరాడు. మహ్మద్ టోలో (సౌదీ అరేబియా), లియు యాంగ్ (చైనా)లకు రజత, కాంస్య పతకాలు దక్కాయి. షూటింగ్‌లో మన గన్స్ మళ్లీ పేలాయి. మెన్స్ ట్రాప్ ఈవెంట్‌లో భారత్ బంగారం సాధించింది. కైనన్ డారియస్, జోరావర్ సింగ్, పృథ్వీ రాజ్ సైతం పతక వేటలో ఆసియా క్రీడల రికార్డు నెలకొల్పుతూ 361 స్కోరు సాధించారు. వరుసగా ఐదు సిరీస్‌ల్లో 74, 69, 72, 74, 72 పాయింట్లు సాధించిన మనోళ్ల గురి తప్పలేదు. కువైట్, చైనాలకు సిల్వర్, బ్రాంజ్ లభించాయి. మెన్స్ ట్రాప్ వ్యక్తిగత విభాగంలో కైనన్ కాంస్య పతకం సాధించాడు. 40 టార్గెట్లలో 32 టార్గెట్‌లను గురి పెట్టిన కైనన్.. మూడో స్థానంలో బ్రాంజ్ మెడల్ దక్కించుకున్నాడు. చైనా, కువైట్ షూటర్లు గోల్డ్, సిల్వర్ సాధించారు. మహిళల ట్రాప్ జట్టు ఈవెంట్‌లో సిల్వర్ మెడల్ దక్కింది. రాజేశ్వరి కుమారి, మనీశా, ప్రీతి త్రయం పతక వేటలో 337 స్కోరు చేసింది. చైనా షూటర్లు 357 స్కోరుతో ప్రపంచ రికార్డు నెలకొల్పి పసిడి పట్టగా..మనకు వెండి పతకం దక్కింది.









అథ్లెటిక్స్‌లో జోరు : అథ్లెటిక్స్‌లో అవినాశ్, తేజిందర్‌లు పసిడి నెగ్గగా.. ఇతర అథ్లెట్లు సైతం పతక వేటలో జోరు చూపించారు. మహిళల 1500 మీటర్ల రేసులో హార్మిలాన్ బైన్స్ సిల్వర్ మెడల్ సాధించింది. 4 నిమిషాల 12.74 సెకండ్లలో హార్మిలాన్ రేసు ముగించింది. మెన్స్ 1500 మీటర్ల రేసులో మనకు రెండు మెడల్స్ లభించాయి. సరోజ్ అజయ్ కుమార్ 3.38.94 సెకండ్లతో సిల్వర్ మెడల్ సాధించగా, జాన్సన్ జిన్సన్ 3.39.74 సెకండ్లతో కాంస్యం అందుకున్నాడు. ఖతార్ అథ్లెట్ మహ్మద్ 3.38.36తో గోల్డ్ సాధించాడు. మెన్స్ లాంగ్‌జంప్‌లో శ్రీశంకర్ సత్తా చాటాడు. చివరి ప్రయత్నంలో 8 మీటర్ల జంప్ చేసిన శ్రీశంకర్ రజత పతకం ముద్దాడాడు. చైనా అథ్లెట్లు గోల్డ్, బ్రాంజ్ అందుకున్నారు. మహిళల డిస్కస్ త్రోలో సీమ పూనియ కాంస్యం సాధించింది. ఫైనల్లో డిస్కస్‌ను 58.62 మీటర్లు విసిరిన సీమ పూనియ మెడల్ కైవసం చేసుకుంది. తెలుగు తేజాలు జ్యోతి ఎర్రాజి, నందిని అగసారలు ఆసియా క్రీడల మెడల్స్ అందుకున్నారు. జ్యోతి ఎర్రాజి మహిళల 100 మీటర్ల హార్డిల్స్‌లో 12.91 సెకండ్లతో సిల్వర్ దక్కించుకుంది. తొలుత మూడో స్థానంలో నిలిచిన జ్యోతి.. చైనా అథ్లెట్ అనర్హతతో పతకం రంగు మెరుగుపర్చుకుంది. మహిళల హెపథ్లాన్ 800మీటర్లలో నందిని కాంస్యం అందుకుంది.

బ్యాడ్మింటన్‌లో సిల్వర్ : భారత షట్లర్లు పసిడి చరిత్రకు అడుగు దూరంలో నిలిచారు. మెన్స్ జట్టు విభాగం ఫైనల్లో ఆతిథ్య చైనాపై ఆరంభంలో 2–0 ముందంజలో నిలిచిన భారత్.. చివరి మూడు మ్యాచుల్లో పరాజయం పాలైంది. 2–3తో పసిడి పతకం చైనాకు కోల్పోయింది. ఆసియా క్రీడల్లో భారత మెన్స్ జట్టుకు ఇదే తొలి సిల్వర్ మెడల్ కావటం విశేషం. తొలుత లక్ష్యసేన్ 22–20, 14–21, 21–18తో, సాత్విక్, చిరాగ్ జోడీ 21–15, 21–18తో విజయాలు నమోదు చేశారు. కిదాంబి శ్రీకాంత్ 22–24, 9–21తో, కపిల్, కృష్ణప్రసాద్ జోడీ 6–21, 15–21తో, మంజునాథ్ 12–21, 4–21తో నిరాశపరిచారు. సీనియర్ షట్లర్ హెచ్.ఎస్ ప్రణయ్ ఫిట్‌నెస్ కారణాలతో ఫైనల్‌కు దూరం కావటం భారత్‌ను గట్టి దెబ్బతీసింది.

నిఖత్‌కు కాంస్యమే : ప్రపంచ బాక్సింగ్ చాంపియన్ నిఖత్ జరీన్ కాంస్య పతకంతో సరిపెట్టుకుంది. మహిళల 50 కేజీల విభాగంలో 2–3తో థాయ్‌లాండ్ బాక్సర్ రక్షత్ చేతిలో నిఖత్ అనూహ్య ఓటమి చవిచూసింది. తొలి రౌండ్లో 3–2తో పైచేయి సాధించినా..రెండో రౌండ్లో 2–3తో, మూడో రౌండ్లో 1–4తో నిరాశపరిచింది. సెమీస్‌లో ఓటమితో కాంస్య పతకంతో సరిపెట్టుకుంది.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68